


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

ఏలూరు జిల్లా
పశ్చిమ గోదావరి జిల్లా

బుధవారం, 18 జూన్ 2025

8 పేజీలు


### కొల్లేరు ప్రజల ప్రయోజనాలు

# కాపాడేందుకు కృషి

- కేంద్ర సాధికార కమిటీ సభ్యుల పర్యటనలో కేంద్ర మంత్రి వర్మ వెల్లడి
- పాల్గొన్న డిప్యూటీ స్పీకర్ రఘురామ,ఎమ్మెల్యేలు,కలెక్టర్,పలు గ్రామాల ప్రజలు










**కైకలూరు,మేజర్‌న్యూస్:** కొల్లేరు ప్రాంత ప్రజలకు అండగా ఉంటూ వారి ప్రయోజనాలను కాపాడేందుకు కృషి చేస్తామని కేంద్ర భారీ పరిశ్రమలు, ఉక్కు శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ చెప్పారు. కైకలూరు మండలం కొల్లేటికోట గ్రామంలో మంగళవారం సాయంత్రం కొల్లేరుప్రజలసమస్యలు,వారి ప్రస్తుతజీవనపరిస్థితులను పరిశీలించేందుకు వచ్చిన కేంద్రసాధికార కమిటీ సభ్యులు కొల్లేటికోటలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రజల సమస్యలు తెలుసుకుని, వారి నుండి వినతిపత్రాలు స్వీకరించారు. ఈసందర్భంగాఏర్పాటుచేసిన కార్యక్రమంలో కేంద్ర సాధికారిక కమిటీ సభ్యులతో కలిసి,రాష్ట్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరిరఘురామకృష్ణంరాజు,జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ,ఎమ్మెల్యేలు డా.కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్,పత్సమట్ల ధర్మరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కేంద్రమంత్రి శ్రీనివాసవర్మ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 3 లక్షలకు పైగా ప్రజలు నివసిస్తున్నారని,కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణి సంరక్షణతో పాటు ఆప్రాంత ప్రజల జీవనస్థితిగతులుకూడా ముఖ్యమేనన్నారు. కొల్లేరు ప్రాంతప్రజలుపర్యావరణ ప్రేమికులని, పక్షులను కాపాడుతూ అటవీ చట్టాలను గౌరవిస్తూ ఉంటారన్నారు.ఆ ప్రాంతంలోని జీరాయితీ రైతుల హక్కులు హరించ బద్దాయన్నారు.కొల్లేరు ప్రాంతాల ప్రజల సమస్యలపై

- తరువాయి 2లో..

### 19న 5వేల మందితో

# భారీ యోగా ప్రదర్శన

**యోగ వేదిక డిఎన్ఆర్ కాలేజీకి మార్పు : జిల్లా కలెక్టర్**



**భీమవరం,మేజర్‌న్యూస్ :** భీమవరం పట్టణంలో ఈ నెల 19న 5వేల మందితో యోగాసనాల కార్యక్రమాన్ని నిర్వహించేందుకు ముమ్మర ఏర్పాట్లు చేస్తున్నట్లుజిల్లాకలెక్టర్ చదలవాడ నాగరాణి తెలిపారు .మంగళవారం డిఎన్ఆర్ కాలేజ్ గన్నా బత్తుల క్రీడా మైదానాన్ని జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి,జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి,ఆర్డీవోకె.ప్రవీణ్ కుమార్‌రెడ్డిపరిశీలించారు.ఈనెల21న అంతర్జాతీయ యోగా కార్యక్రమాన్ని పురస్కరించుకొని యోగాంధ్ర కార్యక్రమాల్లో భాగంగా భీమవరం నందు ఈనెల 19న మెగా యోగ ఈవెంట్ ను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మెగా యోగా ఈవెంట్ ఏర్పాట్లపై సంబంధిత శాఖల అధికారులతో చర్చించారు.యోగ కార్యక్రమంలో అథ్లెటిక్స్,స్పోర్ట్స్ గ్రూప్స్,యూత్ గ్రూప్స్ 5వేలమంది పైబడి

- తరువాయి 2లో..

# ఈ స్కూల్‌కు ఆ నలుగురూ..!

**- లక్షలాది రూపాయల ధనం వృథాయేనా ?**




**పెనుమంట్ర,మేజర్‌న్యూస్ :** లక్షలాది రూపాయలు వ్యయం చేసి గత ప్రభుత్వం హయాంలో నాడు - నేడు కార్యక్రమం క్రింద నిర్మాణం జరుపుకున్న పెనుమంట్ర గ్రామ ప్రధాన చర్చి వీధిలోని మండల పరిషత్ (ఎల్.ఈ.) ప్రాథమిక పాఠశాల భవనాన్ని ప్రస్తుత ప్రభుత్వం కేవలం ఆరుగురు పిల్లలు మాత్రమే ఉన్న స్కూల్‌గా మార్చారని పెనుమంట్ర సర్పంచ్ తాడిపర్తి ప్రియాంక అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆమె ఈ వైనం గురించి వెల్లడించారు. మండలంలోని పలు ప్రభుత్వ పాఠశాలలను తొమ్మిది రకాలుగా విభజన చేసిన ప్రభుత్వం ఈ పాఠశాలను ఫౌండేషన్ పాఠశాలగా మార్చి కేవలం 1,2 తరగతులు ను మిగిల్చి, 3,4,5 తరగతులకు చెందిన 24 మంది పిల్లలను దూరంగా ఉన్న మెయిన్ పాఠశాలకు తరలించారని

- తరువాయి 2లో..


### మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి

# పాల్పడిన యువకుడు మృతి

**- ఫైనాన్స్ కంపెనీ వేధింపులే కారణమని మృతుడి బంధువుల ఆరోపణ**





వివరాలు వెల్లడిస్తున్న సోదరుడు

**పెంటపాడు/జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్ :** ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెంమండలంలక్కవరం గ్రామానికి చెందిన బంటుపల్లి గణేష్(25) తణుకు నియోజక వర్గం అత్తిలి గ్రామంలో కీర్తన ఫైనాన్స్‌లో రికవరీ ఏజెంట్‌గా పని చేస్తున్నాడు.మృతుడుగణేష్ సోదరుడు అజయ్ కుమార్ తెలిపిన సమాచారం ప్రకారం మే నెలలో రెండు రోజులు సెలవు తీసుకోవడం, 31వ తేదీన మధ్యాహ్నం నుండి ఆఫీస్‌కి హాజరైన గణేశుని కీర్తన ఫైనాన్స్ సిబ్బంది దుర్భాషలాడినట్లు, అందుకు మనస్థాపన చెంది ఒకటవ

- తరువాయి 2లో..

### మంత్రి 'నిమ్మల'తో బైక్‌పై వెళ్లడం

# ఆనందంగా ఉంది

**- టిడిపి మండల అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు**



**యలమంచిలి,మేజర్‌న్యూస్ :** ఇటీవల యలమంచిలి మండలంలో రాష్ట్ర జలవనరుల అభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ నిమ్మల రామానాయుడు పలు అభివృధి పనులను ప్రారంభించారు.ఈ సందర్భంగా మంత్రి కారు వెళ్ళని ప్రాంతాలకు టిడిపి మండల అధ్యక్షులు మామిడిశెట్టి పెద్దిరాజు మోటార్ సైకిల్

- తరువాయి 2లో..

### మాజీ సిఎం జగన్‌తో ఏలూరు వైసిపి నేతల భేటీ

**తాడేపల్లి/ఏలూరు,మేజర్‌న్యూస్:** మాజీ ముఖ్యమంత్రి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షుడు వైయస్ జగన్మోహన్ రెడ్డిని మంగళవారం గుంటూరు జిల్లా తాడేపల్లిలోని వైసిపి కేంద్ర కార్యాలయంలో ఏలూరు నేతలు కలుసుకున్నారు. మాజీ సిఎంను కలిసిన వారిలో ఏలూరు నియోజకవర్గ కో-ఆర్డినేటర్ మామిళ్ళపల్లి జయప్రకాష్,నగర అధ్యక్షులు గుడిదేశి శ్రీనివాసరావు ఉన్నారు.ఈ సందర్భంగా ఏలూరు నియోజకవర్గ రాజకీయ పరిస్థితులు చర్చించినట్టు సమాచారం.



# కొల్లేరు ప్రజల ప్రయోజనాలు కాపాడేందుకు కృషి

**మొదటిపేజి తరువాయి**

డిప్యూటీ స్పీకర్ రఘురామకృష్ణంరాజు, ఎమ్మెల్యేలు డా కామినేని శ్రీనివాస్, చింతమనేని ప్రభాకర్, పత్సమట్ల ధర్మరాజు ప్రభృతులు కేంద్ర పర్యావరణ శాఖ మంత్రి భూపేంద్రయాదవ్ ద్వారా కేంద్ర ప్రభుత్వానికి విన్నవించగా, సుప్రీం కోర్ట్ కేంద్ర సాధికార కమిటీ ని నియమించిందని, ఇది కొల్లేరు ప్రాంత ప్రజల మొదటి విజయమన్నారు. రాష్ర శాసనసభ డిప్యూటీ స్పీకర్ కనుమూరి రఘురామ కృష్ణంరాజు మాట్లాడుతూ కొల్లేరు ప్రాంత ప్రజల జీవన స్థితిగతులను ఈ ప్రాంత ఎమ్మెల్యే అందరూ కలిసి రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు దృష్టికి తీసుకువెళ్లి వారికి న్యాయం చయవలసిందిగా కోరామని,కొల్లేరు ఆపరేషన్ సమయంలో భూములు కొల్పిన జిరాయితీ భూమి దారులకు పరిహారంగా 5వ కాంటూర్ బయట భూమి అందించాలని కోరామన్నారు. కొల్లేరు ప్రాంత ప్రజలకు న్యాయం చేసేందుకు కృషిచేస్తానని ముఖ్యమంత్రి హామీ ఇచ్చారన్నారు.ఈ సందర్భంగా కొల్లేరుప్రాంతంలో పక్షులను కాపాడుకుంటాం, పర్యావరణాన్ని పరిరక్షిస్తామని అక్కడి ప్రజల చేత రఘురామకృష్ణంరాజు ప్రతిజ్ఞ చేయించారు.జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో 122 గ్రామాలున్నాయని, కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల రక్షణ, ప్రజల సమస్యలను పరిశీలించేందుకు కేంద్ర సాధికార కమిటీ సభ్యులు రెండురోజులపాటు జిల్లాలో పర్యటిస్తారన్నారు.కైకలూరు శాసనసభ్యులు డా. కామినేని శ్రీనివాస్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణకు తాము కట్టుబడి ఉన్నామని, కొల్లేరు ప్రాంత ప్రజల జీవన ప్రమాణాల స్థాయి పెంచి, కొల్లేరు సమస్యకు శాశ్వత పరిష్కార దిశగా కృషి చేస్తున్నామన్నారు.దెందులూరు శాసనసభ్యులు చింతమనేని ప్రభాకర్ మాట్లాడుతూ కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణతో పాటు ఎన్నో దశాబ్దాలుగా కొల్లేరు ప్రాంతంలో జీవిస్తున్న ప్రజలకు కూడా రక్షణ కల్పించాలని కోరారు. కేంద్ర సాధికార కమిటీ గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ మాట్లాడుతూ సుప్రీం కోర్ట్ పరిమితులకు లోబడి కొల్లేరు ప్రాంతంలో పర్యావరణ పరిరక్షణ, వన్యప్రాణుల సంరక్షణతో పాటు ప్రజల స్థితిగతులను కూడా పరిశీలించి నివేదిక అందించడం జరుగుతుందన్నారు.కార్యక్రమంలో అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాము, ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ ప్రభృతులు ప్రసంగించారు.కమిటీ మెంబెర్ కార్యదర్శిలు డా.జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే,ప్రకాష్ చంద్ర భట్, అటవీ ప్రిన్సిపాల్ చీఫ్ కన్సర్వేటర్ అజయ్ కుమార్ నాయక్,మత్యశాఖ కమీషనర్ రమాశంకర్ నాయక్,డిఎఫ్ఓ లు శుభం, విజయ, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులకు శ్రీపర్రు,కలకుర్రు,ఆటపాక, కొల్లేటికోట, పైడిచింతపాడు, ప్రత్తి కోళ్లలంక, గుడివాకలంక, మొండికోడు, చాటపర్రు గ్రామాల ప్రజల ఘనంగా స్వాగతం పలుకుతూ కొల్లేరు ప్రాంత ప్రజల సమస్యలను తెలియజేస్తూ వినతి పత్రాలను సమర్పించారు.

# తాడేపల్లిగూడెంకు విమానాశ్రయం

## విప్ 'బొలిశెట్టి '



**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్ :** తాడేపల్లిగూడెంకు 1,540 కోట్ల రూపాయలతో విమానాశ్రయం నిర్మాణం త్వరలో జరగనుందని అందుకు కేంద్రమంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ సహకారం ఎంతో ఉందని బొలిశెట్టి శ్రీనివాస్ తెలియజేశారు. వికసిద్భారత్ సంకల్ప సభలో పాల్గొన్న బొలిశెట్టి శ్రీనివాస్ 11 సంవత్సరాల నరేంద్ర మోడీ పాలన పూర్తయిని సందర్భంగా ఈతకోట తాతాజీ నేతృత్వంలో జరిగిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మరో ముఖ్య అతిథిగా శరణాల మాలతీరాణి,నార్ని తాతాజీ పలువురు బిజెపి నాయకులు పాల్గొన్నారు.

ఈ సందర్భంగా బొలిశెట్టి మాట్లాడుతూ త్వరలో దీనికి సంబంధించిన పనులను ల్యాండ్ పుల్లింగ్ పనులను ప్రారంభిస్తామని ఎందుకు సహకరిస్తున్న పౌర విమానయాన శాఖామంత్రి రామ్మోహన్ నాయుడుకి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. కూటమి ప్రభుత్వం వచ్చిన తర్వాత ఎన్నో అడ్డంకులు ఉన్నప్పటికిని నరేంద్ర మోడీ చంద్రబాబు నాయుడు పవన్ కళ్యాణ్లు రాష్ట్ర అభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలియజేశారు.

గత ప్రభుత్వంలో నిధులు సమకూర్చినప్పటికిని వినియోగించుకోవడంలో సత్ఫలితాలు సాధించలేదని అన్నారు. నంద్యాల కృష్ణమూర్తి, ఈతకోట తాతాజీ, నార్ని తాతాజీ,పలువురు కూటమి నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నేడు పెదవేగి ఆయిల్ ఫామ్ కేంద్రాన్ని సందర్శించనున్న మంత్రి నాదెండ్ల

**ఏలూరు,మేజర్ న్యూస్ :** రాష్ట్ర పౌర సరఫరాల శాఖా మంత్రి, జిల్లా ఇన్ చార్జి మంత్రి నాదెండ్ల మనోహర్ ఈనెల 18వ తేదీ బుధవారం పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రాన్ని సందర్శిస్తారు.

ఈనెల 18వ తేదీ ఉదయం 10.45 గంటలకు పెదవేగి ఆయిల్ ఫామ్ పరిశోధనా కేంద్రానికి చేరుకుని పరిశోధనా కేంద్రాన్ని సందర్శించిన అనంతరం ఆయిల్ ఫామ్ ఉత్పాధకులతో సమావేశమవుతారు.

అనంతరం మధ్యాహ్నం 1.15 గంటలకు పెదవేగి నుండి బయలుదేరి గన్నవరం విమానాశ్రయానకి చేరుకుని అక్కడ నుండి హైదరాబాదుకు వెళతారు.

# కొల్లేరు సమస్యల అధ్యయనం అనంతరం సుప్రీం కోర్టుకు నివేదిక







## - సీఈసీ సభ్యులు చంద్రశేఖర గోయల్ వెల్లడి

**ఏలూరు,మేజర్న్యూస్ :** కొల్లేరు ప్రాంత సమస్యలపై రెండు రోజులు అధ్యయనం అనంతరం నిర్ధేశించిన కాలపరిమితిలోపు నివేదికను సుప్రీం కోర్టుకు సమర్పిస్తామని సీఈసీ సభ్యులు చంద్రశేఖర గోయల్ వెల్లడించారు. ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు విస్తరించివున్న కొల్లేరు సరస్సు ప్రాంత ప్రజల సమస్యలపై సుప్రీంకోర్టు ఆదేశాల మేరకు అధ్యయనం చేసేందుకు గోయల్ నేతృత్వంలో బృందం మంగళవారం జిల్లాకు చేరుకుంది.

ఏలూరు జిల్లాలోని కొల్లేరు గ్రామాల పర్యటన అనంతరం ఏలూరులో రాత్రి మీడియా సమావేశంలో గోయల్ మాట్లాడారు ఎన్నో దశాబ్దాలుగా కొల్లేరు సరస్సు వుందని ఆయన అన్నారు.ఈ సందర్భంగా సుప్రీం కోర్టు దృష్టికి వచ్చిన అంశాలపై నివేదిక ఇవ్వాలని తమ కమీటీని నియమించిందన్నారు. ఆ దిశగా తొలిరోజు తాము ఏలూరు జిల్లా పరిధిలోని కొల్లేరు గ్రామాలల్లో పర్యటించామన్నారు. తమతోపాటు అటవీ పర్యావరణ పరిరక్షణ అధికారులు, వైల్డ్ లైఫ్ ఛీఫ్ వార్డెన్ జిల్లా కలెక్టర్,ఈ పర్యటనలో తమ వెంటవుండి కొల్లేరుకు సంబంధించిన భౌగోళిక స్వరూపం వివరించారని గోయల్ చెప్పారు.బుధవారం ఏలూరు,పశ్చిమ గోదావరి జిల్లా అధికారులుతో మరో సమావేశం నిర్వహిస్తామన్నారు. ఈ ప్రక్రియ పూర్తి చేసి నివేదిక ఇచ్చేందుకు సుప్రీంకోర్టు తమకు 12 వారాల గడువు ఇచ్చిందన్నారు.ఈ విషయం సుప్రీం పరిశీలన లో వున్నందున ఈ దశలో తామేమి ఆయా అంశాలపై వ్యాఖ్యానించడం లేదన్నారు. సమావేశంలో కమిటీమెంబరు కార్యదర్శులు డా.జె.ఆర్.భట్,జి.భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్రభట్ లతో పాటు అటవీశాఖ ప్రన్సిపల్ ఛీఫ్ కన్సర్వేటర్ అజేయ్ కుమార్ నాయక్, మత్స్యశాఖ కమీషనరు రమాశంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె. వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, కైకలూరు శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు, తదితరులు ఉన్నారు.

# 19న 5వేల మందితో భారీ యోగా ప్రదర్శన

**మొదటిపేజి తరువాయి**

పాల్గొననున్నట్లుతెలిపారు.యోగఅభ్యాసనాలను నిర్వహించేందుకు అనువుగా అన్ని ఏర్పాట్లును త్వరితగతి పూర్తిచేయాలని అధికారులును ఆదేశించారు.ఈ సందర్భంలో జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్రెడ్డి, భీమవరం ఆర్టీవో కె.ప్రవీణ్ కుమార్రెడ్డి,భీమవరం మున్సిపల్ అసిస్టెంట్ కమిషనర్ ఎ.రాంబాబు, టౌన్ సర్వేయర్ ఎస్.రమాబాయి, తహసిల్దార్ రావి రాంబాబు, మున్సిపల్ ఇంజనీర్లు, తదితరులు ఉన్నారు.

# ఈ స్కూల్కు ఆ నలుగురూ..!

**మొదటిపేజి తరువాయి**

ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.లక్షలాదిరూపాయలతోనిర్మించిన పాఠశాలలో ప్రస్తుతం 1వ తరగతిలో ఇద్దరు, 2వ తరగతిలో ఇద్దరు పిల్లలు మాత్రమే ఉన్నారని,ఇలాగే ఉంటే వచ్చే ఏడాది పాఠశాల మూతపడి,నూతన భవనం నిరుపయోగం అవుతుందని, అధికారులు ఇక్కడ పిల్లలని వెనక్కి రప్పించి ,పాఠశాలను కాపాడాలని సర్పంచ్ ప్రియాంక డిమాండ్ చేసారు.

# మనస్థాపంతో ఆత్మహత్యాయత్నానికి పాల్పడిన యువకుడు మృతి

**మొదటిపేజి తరువాయి**

తేదీ పెంటపాడు మండలం చిలకంపాడు లాకులు వద్ద పురుగుల మందు తాగి ఆత్మహత్యాయత్నానికి వడిగట్టినట్టు తెలియజేశాడు. తను ఆత్మహత్యకు ఒడిగడుతున్నట్లుగా అందుకు ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ శ్రీనివాసమూర్తి,సిబ్బంది కోకిలగడ్డ ప్రదీప్,తాటిపాక నాని బాబు కారణం అంటూ అటు స్నేహితులకు కుటుంబ సభ్యులకు తెలియజేసినట్లు అజయ్ ఒక ప్రకటన విడుదల చేశాడు. మృతుడు గణేష్ పురుగుల మందు సేవించి మిత్రులకు తెలియజేయడం ఆ సమాచారాన్ని ఫైనాన్స్ కంపెనీ మేనేజర్ శ్రీనివాస్ మూర్తికి తెలియజేయడం వారు తణుకు ఆసుపత్రికి తరలించడం అనంతరం మెరుగైన చికిత్స కోసం బిఎస్ఎల్ ఆసుపత్రికి తరలించినట్లు అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలియజేశారు. గణేష్ ఆత్మహత్యాయత్నానికి ఫైనాన్స్ కంపెనీ సిబ్బంది కారణమంటూ వారిపై తగిన చర్యలు తీసుకోవాలంటూ మృతుడు తల్లి ఈ నెల ఒకటవ తేదీన పెంటపాడు పోలీసులను ఆశ్రయించినట్లు అజయ్ తెలియజేశారు. బిఎస్ఎల్ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మంగళవారం అశువులు బాసిన గణేష్ మృతదేహాన్ని అధికారులు లక్కవరం గ్రామానికి తరలించారు. ఇది ఇలా ఉండగా మధ్యవర్తులు కలగజేసుకొని కీర్తన ఫైనాన్స్ సిబ్బందితో మంతనాలు చేసినప్పటికీ చివరి నిమిషం వరకు వారుసరిగాస్పందించలేదనిమృతుని బంధువుల ఆరోపిస్తున్నారు. కీర్తన ఫైనాన్స్ ప్రైవేట్ లిమిటెడ్ సిబ్బందిపై చర్యలు తీసుకోవాలంటూ ర్యాలీనిర్వహించారు.ఇదిలాఉంటే పెంటపాడు పోలీస్ స్టేషన్లో కేసు నమోదు కావడంతో విచారణకు, మృతదేహానికి శవపంచనామానిమిత్తం పోలీస్ ఉన్నతాధికారులు డీఎస్పీ విశ్వనాథ్,ఎస్సై స్వామి రాజమండ్రి వెళ్లినట్లు తెలుస్తుంది. ఏది ఏమైనప్పటికిని చనిపోయిన వ్యక్తి తిరిగి రాలేని పరిస్థితుల్లో మృతుడు గణేష్ తల్లికి ఆర్థికంగా సహాయం చేసే దిశగా చర్యలు చేపట్టాలని పలువురు అభిప్రాయపడుతున్నారు.

# మంత్రి 'నిమ్మల'తో బైక్పై వెళ్లడం ఆనందంగా ఉంది

**మొదటిపేజి తరువాయి**

పై ఆయన ఎక్కించుకొని తిరుగుతూ పలు అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు.ఏ ప్రాంతానికి ఎటు వెల్లాలో స్వయంగా మంత్రి రూట్ కూడా చెప్పేవారని పెద్దిరాజు ఆశ్చర్యపోయారు. యలమంచిలి మండలంలో అన్ని గ్రామాలపై అన్ని ప్రాంతాలపై ఆయనకు మంచి అవగాహన ఉందని తెలిపారు.ఈ సందర్భంగా పెద్దిరాజు 'మేజర్ న్యూస్'తో మాట్లాడారు.డాక్టర్ నిమ్మల రామానాయుడు.ఆయన ఒక వ్యక్తికాదు మహా శక్తి అన్నారు.ఈ సంవత్సరం యలమంచిలి మండలంలోతానె ప్పుడు కనీ వినీ ఎరుగని రీతిలో అభివృద్ధి జరుగుతోందన్నారు.ఆయన రాష్ట్ర మంత్రిగా ఉన్న పాలకొల్లు నియోజకవర్గంలో పుట్టడం నిజంగా ప్రజల అదృష్టమన్నారు.

# పాలిస్తీనాపై ఇజ్రాయిల్ మారణకాండ తక్షణమే నిలుపుదల చేయాలి




**ఏలూరు,మేజర్‌న్యూస్ :** పాలిస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న మారణకాండను తక్షణమే నిలుపుదల చేయాలని, అమెరికా సామ్రాజ్యవాదం నశించాలని ప్రపంచ శాంతిని కాపాడాలని కోరుతూ మంగళవారం ఏలూరులో వామపక్ష పార్టీలు పాలస్తీనా సంఘీభావ దినాన్ని పాటించాయి. రాష్ట్రస్థాయి వామపక్ష పార్టీలు ఇచ్చిన పిలుపులో భాగంగా స్థానిక పాత బస్టాండ్ అంబేద్కర్ విగ్రహం వద్ద సిపిఐ, సిపిఎం, సిపిఐ ఎంఎల్ (న్యూ డెమోక్రసీ), ఎంసిపిఐ (యు) పార్టీల ఆధ్వర్యంలో నాయకులు కార్యకర్తలు ఇజ్రాయిల్ వ్యతిరేకంగా పాలస్తీనా కు సంఘీభావంగా కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఆర్ లింగరాజు,సిపిఐ ఎంఎల్(న్యూ డెమోక్రసీ) జిల్లా నాయకులు కె.వి రమణ,ఎంసిపిఐ (యు) జిల్లా కార్యదర్శి ఎస్ నాగరాజు మాట్లాడుతూ గత రెండు సంవత్సరాలుగా పాలస్తీనా పై అమెరికా ప్రోత్సాహంతో ఇజ్రాయిల్ చేస్తున్న దాడుల వల్ల సుమారు 60వేల మంది మరణించారని అందులో ఎక్కువగా పిల్లలు, మహిళలు మరణించడం చాలాబాధాకరమైన సంఘటనగా పేర్కొన్నారు. ఇజ్రాయిల్ చేస్తున్న దాడులను ప్రజలంతా వ్యతిరేకించాలని, పాలస్తీనాకు ప్రజలు అండగా నిలబడాలని వామపక్ష పార్టీలు విజ్ఞప్తి చేశాయి.

ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు బండి వెంకటేశ్వరరావు, పుప్పాల కన్నబాబు, సిపిఎంనాయకులు డిఎన్‌విడిప్రసాద్, జీవీఎల్ నరసింహారావు, సిపిఐ ఎంఎల్ (న్యూడెమోక్రసీ )నాయకులు బద్దా వెంకట్రావు, యర్రా శ్రీనివాసరావు, ఎంసిపిఐ(యు) నాయకులు జి నాగరాజు తో పాటు వామపక్ష పార్టీల నాయకులు వైయస్ కనకారావు కె రామాంజనేయులు బుగత జగన్నాధరావు, బుగ్గల ప్రభాకర్,ముంగం అప్పారావు,మంగరాజు రాము గడసాల వెంకటరమణ ఎం ఇస్సాకు బి సోమయ్య పి రవికుమార్ పి నాగేశ్వరరావు జె రవి వై శ్రీను ఏ వెంకటేష్ టీ అప్పలరాజు అరిగెల యోహాన్ కోరాడ అప్పారావు నకిరెడ్డి లక్ష్మణ్ ధనాన్ని విజయ్ దుర్గారావు నూకరాజు సంధకం అప్పారావు అన్నవరం ఈశ్వరరావు ఎం శ్రీను గోపతి జి గంగరాజు తదితరులు పాల్గొన్నారు.

# తల్లికి వందనం లబ్ధిలో ఇబ్బందులు తొలగించాలి

### - సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే బడేటి చంటి ఆదేశం



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** తల్లికి వందనం పథకంలో పలువురు తల్లులు లబ్దిపొందేందుకు అడ్డంకిగా మారిన ఇబ్బందులపై పూర్తి అధ్యయనం చేసి, వాటిని తొలగించే అంశంపై దృష్టిసారించాలని ఎమ్మెల్యే బడేటి చంటి సంబంధిత అధికారులను ఆదేశించారు. తల్లికి వందనం పథకంలో అర్హులుగా పరిగణించిన పలువురు తల్లుల ఖాతాలకు లబ్ది సొమ్ములు జమకాక పోవడంతో ఈసమస్యకు చెక్ పెట్టి,అర్హులకు ఆలబ్దిని చేకూర్చేం దుకు ఎమ్మెల్యే బడేటి చంటి చొరవ చూపుతున్నారు. మంగళవారం తన క్యాంపు కార్యాలయం నుండి ఏలూరు కార్పొరేషన్ కమిషనర్ ఎ.భానుప్రతాప్,కో -ఆప్షన్‌సభ్యులు ఎస్సెమ్మార్ పెదబాబు,మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయం పరిధిలోని సచివాలయాల్లో పనిచేస్తోన్న అధికారులు, సిబ్బందితో ఎమ్మెల్యే చంటి జూమ్ కాన్ఫెరెన్స్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తల్లికి వందనం పథకం వర్తింపులో కొందరు తల్లులకు ఎదురైన సాంకేతిక సమస్యలు, ఇబ్బందులపై అధ్యయనం చేసి, వాటి పరిష్కారానికి తక్షణ చర్యలు చేపట్టాలని ఆదేశించారు. అనంతరం ఆయన యాక్ట్ న్యూస్‌తో మాట్లాడుతూ తల్లికి వందనం లబ్దిపొందని అర్హులైన తల్లులకు సత్వర న్యాయం చేయాలన్నదే తన అభిమతమని పేర్కొన్నారు. ఈ విషయంలో ఎవ్వరూ అధైర్యపడొద్దని, అన్నివిధాలా అండగా ఉంటానని ధైర్యంచెప్పారు. కార్యక్రమంలో అర్బన్ డెవలప్‌మెంట్ అధారిటీ ఛైర్మన్ పెద్దిబోయిన శివప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## మున్సిపల్ కార్మికులందరికీ

# తల్లికి వందనం ఇవ్వాలి

### - ఇంజనీరింగ్ కార్మికులకు కనీస వేతనం రూ.26వేలు చెల్లించాలి : సిఐటియు




**భీమవరం,మేజర్‌న్యూస్ :** స్థానిక మున్సిపాలిటీలో పనిచేస్తున్న కార్మికులందరికీ తల్లికి వందనం పథకం అమలు చేయాలని ఇంజనీరింగ్ కార్మికులు కనీస వేతనం 26,000 ఇవ్వాలని మున్సిపల్ కార్మికుల సమస్యలు పరిష్కారం చేరిన కోరుతూ మున్సిపల్ ఆఫీస్ వద్ద సిఐటియు ఆధ్వర్యంలో నిరసన ధర్నా నిర్వహించారు ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి వాసుదేవరావు మాట్లాడారు మున్సిపాలిటీని నమ్ముకుని ఎన్నో ఏళ్లుగా పని చేస్తున్న కార్మికులకు ప్రభుత్వ పథకాలు అమలు చేయకపోవడం దారుణం అన్నారు ఎన్నికల ముందు ఎలాంటి కోతలు లేకుండా సూపర్ సిక్స్ పథకాల అమలు చేస్తానన్న కూటమి ప్రభుత్వం నేడు అనేక కోతలు విధిస్తున్నారని విమర్శించారు బడి పిల్లల తల్లులకు తల్లికి వందనం పేరుతో ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం నిధులు విడుదల చేసింది కానీ పారిశుధ్య కార్మికులగా పనిచేస్తున్న మున్సిపల్ కార్మికుల కుటుంబాలకు ఈ పథకం వర్తించలేదు చిన్న ఉద్యోగులుగా ఉండి చాలీచాలని జీతాలతో బతుకుతున్న స్కీం కార్మికులందరకు తల్లికి వందనం పథకానికి దూరం చేశారు 300 యూనిట్లు కరెంటు వాడారని, నెలకి 20 వేల రూపాయలు జీతం అనే కారణంతో ఈ పథకాన్ని ఆపు చేయడం దారుణం అన్నారు. మున్సిపల్ కార్మికులకు జీవో ఎంఎస్ నెంబర్ 26 ప్రకారం ఆదాయంతో సంబంధం లేకుండా సంక్షేమ పథకాలు అమలు చేస్తామని ప్రభుత్వం జీవో ఇచ్చి నేడు దానికి భిన్నంగా కోతలు విధించడానికి తీవ్రంగా విమర్శించారు. ఈ ధర్నాలో యూనియన్ నాయకులు నీలాపు రాజు ఎస్కే నాగూర్ బంగారు వరలక్ష్మి ధనారావు చిన్న పెద్దిరాజు మామిడి శివ పల్లా రాజు సిన్ని కుమార్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఎస్పీ కార్యాలయానికి మహేంద్ర బొలెరో వాహనం

### - విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** ఎస్పీ కార్యాలయానికి మహేంద్ర బొలెరో వాహనం విరాళంగా ఇచ్చిన ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు. జిల్లా ఎస్పీ కార్యాలయానికి సి.ఎస్.ఆర్ (కార్పొరేట్ సోషల్ రెస్పాన్సిబిలిటీ) ఫండ్స్‌లో భాగంగా గోపాలపురం నియోజకవర్గం లోని ద్వారకాతిరుమల మండలంలో శాంతి భద్రతల విధులకు ఉపయోగించేందుకు రూ.12 లక్షలు విలువగల మహేంద్ర బొలెరో వాహనం విరాళంగా అందించారు. ఈ మేరకు హోం శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ కుమార్ విశ్వజిత్‌ఉత్తర్వులుజారీ చేశారు.

## బలివే రామస్వామికి లక్ష విలువైన వెండి దార పాత్ర బహుకరణ



**పెదవేగి,మేజర్‌న్యూస్:** ముసునూరు మండలం బలివే శ్రీరామలింగేశ్వరస్వామికి హైదరాబాద్ కు చెందిన యలమంచిలి. పండుబాబు, వాణిశ్రీ దంపతులు రూ.లక్ష విలువైన వెండి దార పాత్రను బహుకరించారు. స్వామివారిని దర్శించుకున్న పండుబాబు, వాణిశ్రీ దంపతులు పూజలు నిర్వహించి వెండి దార పాత్రను ఆలయ అర్చకుడు బాస్కరరావుకు అందించారు. దాత పండుబాబు మాట్లాడుతూ మా ఇష్టదైవమైన శ్రీ రామలింగేశ్వర స్వామివారికి ఇచ్చిన మొక్కును చెల్లించుకోవడానికి హైదరాబాద్ నుంచి వచ్చామన్నారు. స్వామివారిని దర్శించుకోవడం ఆనందంగా ఉందని, స్వామివారి దర్శనానికి తరచుగా వస్తుంటామని చెప్పారు. ఈకార్యక్రమంలోఆలంయు మాజీ చైర్మన్ సంఘటేశ్వర రావు. టీడీపీ విజయరాయి క్లస్టర్ ఇన్చార్జ్ మంచినేని శ్రీనివాస రావు, అబ్బినేని రాంబాబు, ఎం.వంశీ పాల్గొన్నారు.

## నారా లోకేష్ నాయకత్వంలో విద్యారంగం విశ్వవ్యాప్తం

### - టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు



**జంగారెడ్డిగూడెం, మేజర్‌న్యూస్ :** రాష్ట్రంలో నారాలోకేష్ నాయకత్వం లో విద్యారంగం విశ్వ వ్యాప్తి చెందుతూ అద్భుత ప్రతిభ సాధిస్తుందని టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు అన్నారు. జంగారెడ్డి గూడెం మండలం శ్రీనివాసపురంలోని మోడల్ పాఠశాలలో విద్యామిత్ర కిట్లను స్థానిక ఉపాధ్యాయులు, గ్రామ నాయకులతో కలసి పంపిణీ చేశారు. ఈసందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ నారా లోకేష్ విద్యాశాఖ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన తరువాత విద్యారంగంలో అద్భుత మార్పును సాధించారని, ఆయన విదేశాల్లో చదువుకున్న జ్ఞానం నేడు ఇక్కడి విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని అన్నారు. తల్లికి వందనం ద్వారా ప్రతి తల్లి ఖాతాలో నగదు జమ చేయడం తోపాటు పాఠశాల ప్రారంభం రోజునే నాణ్యమైన ప్రపంచ స్థాయి పుస్తకాల అందజేత,సన్నబియ్యంతో మధ్యాహ్న భోజనం, యూనిఫామ్స్,బూట్లు, బెల్టులు, వీటితో పాటు ఒక క్లాస్, ఒక టీచర్, ప్రతిభ పురస్కారాలు, ఫీరీఎంబర్స్మెంట బకాయులు విడుదల, మోడల్ స్కూల్స్,ఇలా ప్రతిదీ కూడా చాలా పారదర్శకంగా, ఉన్నతమైన ప్రమాణాలు పాటిస్తూ ముందుకు తీసుకెళ్తున్నారు. అనిలోకేష్ సేవలను శేషు కొనియాడారు. ఈకార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సుబ్రహ్మణ్యం గ్రామ సర్పంచ్ ఎడ్లపల్లి రాధిక, ఉప సర్పంచ్ పొల్నాటి శ్రీను, ఎస్సెఎంసి చైర్మన్ తమ్మిర్చి నిర్మల, తడికల దావీదు తదితరులు పాల్గొన్నారు.

# కొల్లేరు ప్రజలను,వారి ఉపాధిని కాపాడాలి



- 3వ కాంటూరుకు కుదించాలి
- కేంద్ర పర్యావరణ కమిటీకి వినతి పత్రం అందచేసిన సిపిఎం

**కైకలూరు,మేజర్ న్యూస్ :** సిపిఎం ఏలూరు జిల్లా కమిటీ మంగళవారం కొల్లేరులో పర్యటించిన సెంట్రల్ ఎన్విరాన్మెంట్ కమిటీకి ఈ క్రింది వినతి పత్రాన్ని ఇచ్చి కొల్లేరు ప్రజలను ఆదుకోవాలని,వారిఉపాధిని కాపాడాలని, 3వ కాంటూరుకు కుదించాలని విన్నవించింది. కమిటీని కలిసిన వారిలో సిపిఎంరాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు బి. బలరాం,సిపిఎం ఏలూరు జిల్లా కార్యదర్శి ఎరవి, జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు డి.ఎన్.వి.డి ప్రసాద్, ఆర్.లింగరాజు ఉన్నారు. కమిటీకి ఇచ్చిన వినతి పత్రాన్ని పత్రికలకు విడుదల చేశారు. కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదిస్తామన్న పాలకుల హామీలు అమలు కాలేదు. కొల్లేరులో 46 బెడ్ గ్రామాలు,74 బెల్ట్ గ్రామాలలో మూడు లక్షల మంది మత్స్యకారులు, దళితులు ఉన్నారు. 1975-76 సంవత్సరాలలో అప్పటి వెంగళరావు ప్రభుత్వం 146 సొసైటీలు ఏర్పాటు చేసి 7100 ఎకరాలలో చేపల చెరువులు తవ్వించారు. 2006లో ఆపరేషన్ కొల్లేరు పేరుతో ఐదో కాంటూరు లోపల ఉన్న వేలాది ఎకరాలను చెరువులన్నింటినీ ధ్వంసం చేసి లక్షలాదిమంది కొల్లేరు ప్రజల జీవనాన్ని నాశనం చేశారు. 5వ కాంటూరు పరిధిలో 77,138 ఎకరాల చెరువులు ధ్వంసం పేరుతో 86వేల ఎకరాలకు పైగా చెరువులు ధ్వంసం చేశారు. 7100ఎకరాలసొసైటీ చెరువులు,14,800 ఎకరాలలో జిరాయితీ భూముల చెరువులను ధ్వంసం చేశారు. దీంతో కొల్లేరు ప్రజల పరిస్థితి గట్టునపడ్డ చేపల్లాగా మారింది.కొల్లేరు ప్రజల ఉపాధిని నష్టం కలిగించే విధంగా కొంతమంది పర్యావరణం పేరుతో సుప్రీంకోర్టుకు వెళ్ళినప్పుడు సాగులో ఉన్న 15వేలఎకరాలు చెరువులు ధ్వంసం వేయాలని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. అయితే రాష్ట్ర ప్రభుత్వం సుప్రీంకోర్టు కేసులో ఇంప్లీడ్ కాకపోవడం వలన సుప్రీంకోర్టు ఏకపక్షంగా తీర్పు ఇవ్వడం జరిగింది.

-డిమాండ్స్ - కొల్లేరును 5 నుండి 3వ కాంటూరుకు కుదించాలి. ఇందుకు గతంలో అసెంబ్లీలో చేసిన తీర్మానాన్ని,మోడీ ఇచ్చిన హామీని అమలు చేయాలి. కొల్లేరు ఆపరేషన్ సందర్భంగా ఇచ్చినహామీలు అమలు చేయాలి. కొల్లేరు ప్రజలకు జీవనోపాధి కల్పించాలి.146 సొసైటీలు పునరుద్ధరణ చేయాలి.14,800ఎకరాలుజిరాయితీభూమిహక్కుదార్లకు అప్పగించాలి. కొల్లేరు ప్రజల సమస్య శాశ్వత పరిష్కారానికి చర్యలు చేపట్టాలి. ప్రస్తుత అసెంబ్లీలో తీర్మానం చేసి కేంద్రానికి, సుప్రీం కోర్టుకు నివేదించాలి.

# జీవన శైలిలో మార్పును తీసుకువచ్చే ఆధ్యాత్మిక ప్రక్రియ యోగా





**కైకలూరు, మేజర్న్యూస్ :** ప్రభుత్వం ఆదేశాల ప్రకారం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న యోగ ఆంధ్ర కార్యక్రమంలో భాగంగా వైవిఎన్ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాల కైకలూరులో యోగ కార్యక్రమాలు ఉత్సాహపరితంగా నిర్వహించబడ్డాయి. ఈకార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ వైశ్రీలత అధ్యక్షత వహించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు అధ్యాపక బృందం సామూహికంగా పాల్గొనివివిధ ఆసనాలు,ప్రాణవాయువులను అభ్యసించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ యోగా అనేది కేవలం వ్యాయామం మాత్రమే కాదు. ఇది జీవన శైలిలో మార్పును తీసుకువచ్చే ఆధ్యాత్మిక ప్రక్రియ విద్యార్థులతో పాటు అధ్యాపకులు సిబ్బంది కూడా ఆసక్తితో పాల్గొనడం చాలా ఆనందదాయకం. ఇది ఆరోగ్యవంతమైన కళాశాల వాతావరణానికి మార్గం తీసుకువస్తుంది అని అన్నారు.శివ నాగరాజు మాట్లాడుతూ నిలువ ఆసనాలు శారీర దృఢత్వాన్ని శ్వాస నియంత్రణను మెరుగు పరచడంతోపాటు మానసిక స్థైర్యాన్ని కూడా కలుగజేస్తాయి. విజయ్ కుమార్ మాట్లాడుతూ యోగా అనేది వ్యక్తిత్వ వికాసానికి ఒక ముఖ్య సాధనం ఈ తరహా కార్యక్రమాలు విద్యార్థులలో ఆత్మస్థైర్యాన్ని పెంపొందించడంతోపాటు సమాజంపై చక్కటి ప్రభావం చూపుతాయని అన్నారు.ఈకార్యక్రమంలో విద్యార్థులు అధ్యాపకులు, సిబ్బంది ఉత్సాహంగాపాల్గొనియోగాశబ్దప్రతిజ్ఞను సేకరించారు యోగా సాధనను జీవితంలో భాగం చేయాలని తీర్మానించారు.

# నేడు జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామంలో యోగాంధ్ర

**- 21న జిల్లా వ్యాప్తంగా యోగా కార్యక్రమం**

**- రానున్న మూడు రోజులపాటు పాఠశాలల్లో యోగా : జేసి**



**ఏలూరు,మేజర్న్యూస్ :** యోగాంధ్ర కార్యక్రమంలో భాగంగా పర్యాటకశాఖ ఆధ్వర్యంలో జూన్ 18వ తేదీన కామవరపుకోట మండలం జీలకర్రగూడెం, గుంటుపల్లి బౌద్ధరామాల వద్ద ఉదయం 6.30 గంటల నుంచి ఉదయం 8 గంటల వరకు యోగాంధ్ర కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు జాయింట్ కలెక్టర్ పి. ధాత్రిరెడ్డి తెలిపారు. మంగళవారం యోగాంధ్ర కార్యక్రమానికి సంబంధించి వివిధ అంశాలపై సంబంధిత శాఖల అధికారులు, యంపిడివోలు ,మున్సిపల్ కమీషనర్లు తదితరులతో జాయింట్ కలెక్టర్ టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈనెల 18వ తేదీన గుంటుపల్లి బౌద్దరామంలో నిర్వహించే యోగాంధ్ర కార్యక్రమాన్ని విజయవంతం చేయాలన్నారు. రానున్న మూడు రోజులపాటు జిల్లాలోని అన్ని పాఠశాలల్లో యోగాభ్యాసన కార్యక్రమాలు నిర్వహించేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా విద్యాశాఖాధికారిని ఆదేశించారు. యోగాసనాలు శిక్షణ పూర్తిచేసుకున్న వారికి సర్టిఫికెట్ల జనరేషన్ కార్యక్రమాన్ని త్వరితగతిన పూర్తిచేయాలన్నారు. అదే విధంగా ఈనెల 21వతేదీ అంతర్జాతీయ యోగాదినోత్సవం సందర్భంగా జిల్లా వ్యాప్తంగా యోగాంధ్ర కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించాలన్నారు. ఈనెల 21న భారీస్థాయిలో యోగాసనాల కార్యక్రమం నిర్వహించడానికి గ్రామ, వార్డు, సచివాలయాల పరిధిలో గుర్తించిన 5,053 వేదికల్లో ఆరోజు యోగాభ్యాసన కార్యక్రమాలు పెద్దఎత్తున చేపట్టాలన్నారు. వివిధ లొకేషన్స్ లో ప్రతిరోజు నిర్వహించే యోగా కార్యక్రమాల ఫోటోలు, అభ్యాసకుల హాజరు, డేటాను,అభ్యాసన కార్యక్రమం పూర్తయిన వెంటనే అప్డేట్ చేయాలన్నారు. యోగాంధ్ర కార్యక్రమంలో భాగస్వామి అయ్యేందుకు జిల్లాలో ఇంతవరకు 8,60,072 మంది రిజిస్ట్రేషన్ చేయించుకున్నారని తెలిపారు.

## సిఎం చంద్రబాబు,డిప్యూటీ సిఎం పవన్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం



**టి.నరసాపురం,మేజర్ న్యూస్ :** తల్లికి వందనం పథకం పేదలకు వరం అని టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి కొండపల్లి రవి తెలిపారు.టి నరసాపురం సచివాలయం-1 వద్ద తల్లికి వందనం లబ్ధిదారులు,కూటమి నాయకులు మంగళవారం చంద్రబాబు, పవన్ కళ్యాణ్ చిత్ర పటాలకు క్షీరాభిషేకం చేశారు.ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ తల్లికి వందనం పథకం దేశంలోనే చారిత్రక అధ్యాయాన్ని లిఖించిందని అన్నారు. ఎన్నికల వాగ్దానంలో భాగంగా కుటుంబంలో ఎంతమంది విద్యార్థులు ఉంటే అంతమందికి ఒక్కొక్కరికి 13వేల రూపాయలు చొప్పున తల్లుల ఖాతాల్లో వేసినట్లు ఆయన తెలిపారు.ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ మండల అద్యక్షులు అడపా నాగరాజు, నవీన్, పాలేటి సత్యనారాయణ, కాసనేని వెంకట్రావు,పేరం రాంబాబు, పెద్దిన సత్యనారాయణ ,మండం ఆధిత్య కుమార్, నిమ్మగడ్డ రామచంద్రరావు తదితరులు పాల్గొన్నారు.

## 27న పిసిసి అధ్యక్షురాలు షర్మిళ ఏలూరు రాక



**ఏలూరు,మేజర్న్యూస్ :** ఈనెల 27న శుక్రవారం ఎపిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిళరెడ్డి ఏలూరు ప ర్య ట న కు వస్తున్నందున ఏర్పాట్లు గురించి మంగళవారం జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు రాజనాల రామ్మోహనరావుఅధ్యక్షతన సమావేశం జరిగింది. జిల్లా లోని 7 నియోజకవర్గాల కోఆర్డినేటర్ లు,అనుబంధ సంస్థల ఛైర్మెన్ లు సీనియర్ నాయకులతో చర్చించి పలు సూచనలు సలహాలు స్వీకరించారు.ఈ కార్యక్రమంలో ఎపిసిసి జనరల్ సెక్రటరీ గౌతు సత్యేంద్ర,మాజీ ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలిజా,పెద్దిరెడ్డి సుబ్బారావు,మరీదు కృష్ణనూజివీడు, ఆలపాటి నరసింహ మూర్తి ,బొడ్డు నోబెల్ ,బండి విజయభాస్కర్ ,విస్సాంపల్లి సుందర్రావు,కట్టా నాగరాజ్ గౌడ్,సగర వరలక్ష్మి ,బోస్ రెడ్డి,కోటిరెడ్డి,తాళ్లూరి చక్రవర్తి, ప్రతాప సుబ్రహ్మణ్యం శర్మ, లంకా రామ్మోహన్, సాదే బాబు ప్రసాద్, సేవాదళ్ సుబ్బారావు, కెఎస్ఎన్ మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## నిబంధనలకు విరుద్ధంగా వాహనాలు నడపరాదు

**- మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి సురేందర్ సింగ్ నాయక్**



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** జిల్లా రవాణా అధికారి భీమవరం టీ ఉమామహేశ్వర రావు ఆదేశానుసారం యూనిట్ కార్యాలయం పరిధిలో ట్రాఫిక్ నిబంధనలు పాటించని వారిపై తాడేపల్లిగూడెం రవాణా అధికారి మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి సురేందర్ సింగ్ నాయక్ ఆధ్వర్యంలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా వాహన చోదకులు వాహనాలకు సరైన డాక్యుమెంట్స్ ,త్రిబుల్ రైడింగ్, హెల్మెట్, డ్రైవింగ్ లైసెన్స్, ట్రాఫిక్ సిగ్నల్స్ విరుద్ధంగా డ్రైవింగ్ చేసే వారిపై కేసులు నమోదు చేయడం జరిగింది. వాహన చోదకులును చట్ట విరుద్ధంగా వాహనాలు నడపరాదని కోరారు. వినని పక్షంలో వారిపై చట్టవరంగా తీవ్రమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు.

ఈ ప్రత్యేక తనిఖీల ద్వారా సెల్ ఫోన్ డ్రైవింగ్(3), హెల్మెట్ మరియు త్రిబుల్ రైడింగ్(5),మొత్తం 8 కేసులు నమోదు చేసి వారి దగ్గర నుంచి అపరాధ రుసుము 19 వేల రూపాయలు వసూలు చేసినట్లు నాయక్ తెలియజేశారు.

# పేదల కుటుంబాల్లో తల్లికి వందనం వెలుగులు

## - ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్



పెదవేగి,మేజర్‌న్యూస్: తల్లికి వందనం పథకం సొమ్ముతో పేదల కుటుంబాల్లో వెలుగులు నిండాయని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ అన్నారు. ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి సర్కార్ ప్రజల మన్ననలు అందుకుందని ఆయన చెప్పారు. పెదవేగి మండలం దుగ్గిరాల కార్యాలయంలో మంగళవారం పలువురు ప్రజలు వివిధ సమస్యల పరిష్కారం కోరుతూ వినతులు. అందించారు. సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకున్న ఆయన మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన ఏడాది కాలం లోనే అదోగతిలో ఉన్న రాష్ట్రాన్ని గాడిలో పెట్టడంలో సీఎంచంద్రబాబునాయుడు విజయం సాధించార న్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీల అమలులో భాగంగా తాజాగా విద్యార్థుల తల్లుల ఖాతాలో తల్లికి వందనం పథకం సొమ్ము జమచేయడం గొప్ప విషయమని, గత ప్రభుత్వం మాదిరి కాకుండా కుటుంబంలో ఎంతమంది ఉంటే అంతమంది పిల్లలకు సంబంధించిన సొమ్ము. ఆ తల్లి ఖాతాలో జమ కావడం నిజంగా గొప్ప విషయమని,ఈ సొమ్ముతో ఎంతోమంది పేద కుటుంబాలు ఆర్థిక ఇబ్బందులనుంచి బయట పడతాయని చెప్పారు. గతేడాది వరకు పిల్లలను బడికి పంపించాలని ఉపాధ్యాయులు,ఇంటింటికి తిరిగి తల్లిదండ్రులను బతిమిలాడేవారని, కానీ ఇప్పుడు ఆ పరిస్థితిలో మార్పు వచ్చిందని ఆయన తెలిపారు.

తల్లికి వందనం పథకం సొమ్ము రాకతో చిన్నారుల తల్లిదండ్రులు తమ పిల్లలను బడికి పంపించడానికి" పాఠశాలలకు క్యూ కడుతున్నారని ఆయన పేర్కొన్నారు.ఇది చిన్నారుల బంగారు భవిష్యతకు బాటలు వేస్తుందని. సంపూర్ణ సాక్షరత లక్ష్యం నెరవేరుతుందని ప్రభాకర్ స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో పార్టీ నాయకులు యూఎస్.రామ్ ప్రసాద్ తాతా సత్యనారాయణ, మంచినేని శ్రీనివాసరావు, కమ్మ శివరామకృష్ణ పెనుబోయిన మహేష్యాదవ్, మోత్కూరి నాస్, నాగరాజు,బలుసు శ్రీనివాస్చాదరి, షేక ఉర్దండు పాల్గొన్నారు.

# 21న జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా

ఏలూరు,మేజర్‌న్యూస్: ఏలూరు, జిల్లా ఉపాధి కార్యాలయం,నేషనల్ కెరీర్ సర్వీస్ (ఎన్.సి.ఎస్) సంయుక్త భాగస్వామ్యంతో ఈనెల 21వ తేదీ శనివారం ఉదయం 10 గంటలకు జిల్లా ఉపాధి కార్యాలయంలో జాబ్ మేళా నిర్వహించనునట్లు జిల్లా ఉపాధి అధికారి వి.వరలక్ష్మి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు.ఈ మేళాలో ప్రముఖ సంస్థలైన అపోలో ఫార్మసీ,బజాజ్ కాపిటల్,ఎల్ఐసిఆఫ్ ఇండియా సంస్థలు పాల్గొంటున్నా యన్నారు. బజాజ్ కాపిటల్ సంస్థలో క్లయింట్ రిలేషన్‌షిప్ ఆఫీసర్, టెలికాలర్స్,మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ పోస్టులకు నియామకం జరుగుతుం దన్నారు. అభ్యర్థులు ఇంటర్ లేదా డిగ్రీ అర్హత కలిగి ఉండాలి. వయస్సు 18 నుండి 30 సంవత్సరాల మధ్య ఉండాలి. జీతం రూ.12వేల నుండి రూ.15వేల వరకు ఉండగా, అదనంగా ఇన్సెంటివ్స్ కూడా లభిస్తాయ న్నారు. ఏలూరు, భీమవరం,విజయవాడ అపోలో ఫార్మసీ సంస్థ ఫార్మసీ అసిస్టెంట్ పోస్టులకు కనీసం రెండు సంవత్సరాల రిటైల్ అనుభవం అవసరం. అర్హతగా 10వ తరగతి నుండి ఏదైనా డిగ్రీ సరిపోతుంది. ఫార్మసిస్టు పోస్టులకు బి/డి/ఎం ఫార్మసీతో పాటు పిసిఐ సర్టిఫికెట్ తప్పనిసరి. జీతాలు రూ.14 వేల నుండి 22 వేలు వరకు ఉంటాయి. ఫార్మసీ ట్రైని పోస్టులు పురుష అభ్యర్థులకు మాత్రమే వర్తించి,అర్హత 10వ తరగతి నుండి డిగ్రీ వరకు ఉండాలి. వీరికి 11,500 జీతం లభిస్తుంది. ఏలూరు,భీమవరం,రాజమహేంద్రవరం, కాకినాడ ఎల్ఐసి ఆఫ్ ఇండియా సంస్థ భీమ సఖి కార్యక్రమం కింద మహిళల కోసం ఉద్యోగ అవకాశాలను కల్పిస్తోంది. 10వ తరగతి లేదా పై చదువు పూర్తి చేసినవారు అర్హులు. వయస్సు 18 ఏళ్లకు పైగా ఉండాలి.ఎంపికైన వారికి స్టైపెండ్‌తో పాటు అవసరమైన శిక్షణను కూడా కల్పిస్తారన్నారు.అభ్యర్థులు తప్పనిసరిగా ఫార్మల్ డ్రెస్ కోడ్లో, బయోడేటా,సంబంధిత ధ్రువపత్రాలతో హాజరుకావాలి. ముందుగా bit.ly/ncsregister లింక్ ద్వారా నమోదు చేసుకోవాలన్నారు.వివరాలకు bit.ly/ncs-eluru-wg వాట్సాప్ గ్రూప్లో చేరవచ్చు లేదా de.eluru@gmail.comకు మెయిల్ చేయవచ్చు.ఇతర సమాచారం కోసం 8886882032 నంబరును సంప్రదించవచ్చన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎన్.సి.ఎస్ జిల్లా కోఆర్డినేటర్ జి.ప్రవీణ్ కృష్ణ ఆకాంక్షించారు.

# రైతుల సంక్షేమమే కూటమి లక్ష్యం

## - ఎన్టీఆర్‌ను స్ఫూర్తిగా తీసుకోవాలి : విప్ బొలిశెట్టి





తాడేపల్లిగూడెం, మేజర్‌న్యూస్ : ఎన్ని దుష్టశక్తులు ఎదురువచ్చినా నిబద్ధత నిజాయితీతో రైతులకు, ప్రజలకు సంక్షేమ ఫలాలను అందించిన కూటమి ప్రభుత్వానికి ప్రజల మద్దతు ఎప్పటికీ ఇలానే ఉంటుందని శాసనసభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. తాడేపల్లిగూడెం మండలం పెదతాడేపల్లి కమ్మ కళ్యాణమండపంలో సర్ ఆర్థర్ కాటన్ ఎత్తిపోతల పథకం రైతుల సమావేశం జరిగింది. రైతులతో జరిగిన ఆత్మీయ సమావేశానికి ముఖ్యఅతిథిగా పాల్గొన్న ప్రభుత్వ విప్ బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ గెలిచే వరకు రాజకీయాలు, గెలిచిన తర్వాత ప్రజలే దేవుళ్ళుగా పనిచేసే వారికి ప్రజలు బ్రహ్మరథం పడతారని అన్నారు. రైతే రాజుగా కొలిచే మన రాష్ట్రంలో రైతు పంటలకు అవసరమైన నీటిని అందించడం ఒక యజ్ఞంలా కూటమి ప్రభుత్వం భావిస్తుందని అన్నారు. దానికి ఉదాహరణ నేటి పంపింగ్ స్కీమ్ నిలుస్తుంది అన్నారు. జిల్లా పరిషత్ మాజీ చైర్పన్ రాజేశ్వరి వంటి నాయకులు,అధికారుల సమిష్టి కృషితో తాడేపల్లిగూడెం నియోజకవర్గంలో ప్రతిఫలం లభించడానికి కృషి చేసిన వారందరినీ సన్మానం చేయడం అభినందనీయమని అన్నారు. ప్రస్తుతం ఒక పంటకు మాత్రమే పరిమిత అనుమతులు వున్నప్పటికీ రాతపూర్వకంగా తాను లేఖను ఇచ్చి రెండవ పంటను కూడా అనుమతులు ఇవ్వనున్నట్టు ఆయన రైతులకు హామీ ఇచ్చారు.బడుగు బలహీన వర్గాల ప్రజలకు సంక్షేమ పథకాలను అందించి ఆరాధ్య దైవంగా దివంగత నేత నందమూరి తారకరత్న పరిపాలన చేశారని, వారు నేటి రాజకీయ నాయకులకు స్ఫూర్తి ప్రదాతలుగా నిలిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా జిల్లా ప్రజా పరిషత్ మాజీ చైర్ పర్సన్ ఇమ్మణి రాజేశ్వరి, బలుసు లక్ష్మణరావు, కోర కన్నయ్య, అత్తింటి సోమరాజు, పరిమి సురేష్, పరిమి సూర్యనారాయణ, పసుమర్తి సత్యనారాయణ, కరటూరి గోవింద్, పసుమర్తి రామ లక్ష్మణ్, అడప ప్రసాద్, యంత్రపాటి రాజు, పాలూరి వెంకటేశ్వరరావు, మైలవరపు రాజేంద్రప్రసాద్, అద్దగర్ల సూరి, చాపల రమేష్, పైబోయిన వెంకట్రామయ్య, మద్దాల మణికుమార్, రైతులు కూటమి నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# పంగిడిగూడెం అసైన్మెంట్ భూములపై సిపిఐ పోరాటం





జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: జంగారెడ్డిగూడెం మండలంలోని పంగిడిగూడెం గ్రామంలో అన్యాక్రాంతమైన అసైన్మెంట్ భూములను వాస్తవ అధికారులకు దక్కే విధంగా సిపిఐ పోరాడుతుందని సిపిఐ ఏలూరు జిల్లా కార్యదర్శి మన్నవ కృష్ణ చైతన్య, బికేఎంయు జిల్లా ప్రధాన కార్యదర్శి బండి వెంకటేశ్వరరావు తెలిపారు. మంగళవారం సిపిఐ పంగిడిగూడెం శాఖ మహాసభ చేసిననిర్ణయాలను,తీర్మానాలను సిపిఐ నాయకులు వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు పత్రికలకు విడుదల చేశారు. పంగిడిగూడెంలో ఇళ్ల స్థలాలు లేని పేద ప్రజలు వందల సంఖ్యలో ఉన్నారని, వారందరికీ రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన మూడు సెంట్లు స్థలం ఇచ్చి ప్రభుత్వమే ఇంటి నిర్మాణానికి 5 లక్షల రూపాయలు సహాయం చేయాలని మహాసభ ప్రభుత్వాన్ని కోరుతూ తీర్మానం చేసింది. కోనేరు రంగారావు భూ కమిటీ సిఫార్సులను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేయాలని తద్వారా భూమిని పేదలకు సాగు భూమి ఇళ్ల స్థలాలు ఇవ్వాలని మహాసభ ప్రభుత్వానికి విజ్ఞప్తి. పంగిడిగూడెం శాఖ మహాసభ జయప్రదం కావడానికి సిపిఐ ద్వారకాతిరుమల మండల కార్యదర్శి, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా సహాయ కార్యదర్శి గోలిమే బాల యేసు, వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కమిటీ సభ్యులు గుడే ఆశీర్వాదంతో పాటు పార్టీ కార్యకర్తలు విశేషంగా కృషి చేశారు. సిపిఐ శాఖకు కార్యదర్శిగా దాసరి నాగభూషణం సహాయ కార్యదర్శిగా యువమహిళ గుడే ప్రమీల ఎన్నికయ్యారు. ఈనెల 19వ తేదీ గురువారం జంగారెడ్డిగూడెం రోటరీ కమ్యూనిటీ హాల్ జరుగుతున్న సిపిఐ మండల మహాసభకు పంగిడిగూడెం నుండి సిపిఐ సభ్యులు అందరూ హాజరుకావాలని పార్టీ మండల కార్యదర్శి జివి రమణ రాజు తెలిపారు.

# మహిళల భద్రతపై ప్రత్యేకంగా శక్తి యాప్ : సీఐ సుబ్బారావు



ఏలూరు,మేజర్‌న్యూస్ : మహిళల భద్రత విషయంలో ప్రభుత్వం ఎంతో కట్టుదిట్టమైన చర్యలు చేపట్టి ప్రత్యేకంగా శక్తి టీంను ఏర్పాటు చేసిందని శక్తి టీం ఇన్చార్జి సీఐ సుబ్బారావు అన్నారు. స్థానిక సత్రంపాడులో సాయి శ్రీ పారామెడికల్ కళాశాలలో మంగళవారం మహిళల భద్రతపై అవగాహన కార్యక్రమం ఏర్పాటు చేశారు. సిఐ సుబ్బారావు శక్తి యాప్ గురించిన విషయాలపై పారా మెడికల్ విద్యార్థినులకు అవగాహన కల్పించారు. అత్యవసర నెంబర్లపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో శక్తి టీం సిబ్బంది పాల్గొన్నారు.

# నేడు తెన్నేటి లక్ష్మి సంస్మరణ సభ

యలమంచిలి, మేజర్ న్యూస్: సంచినాడ పోరాట యోధురాలు, ఐ ద్వానాయకురాలు తెన్నేటి లక్ష్మి సంస్మరణ సభను బుధవారం యలమంచిలి మండలం చించినాడలో లక్ష్మీ భర్త సంపత రావు ఇంటి వద్ద నిర్వహించనున్నట్లు సిపిఎం పార్టీ మండల కార్యదర్శి కానేటి బాలరాజు తెలిపారు. ఈ సభకు ముఖ్య నాయకులుగా సిపిఎం పార్టీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బి బలరాం,సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి జె.ఎన్.వి.గోపాలన్ తదితరనాయకుల హాజరుకానున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొని ఈ కార్యక్రమం జయప్రదం చేయాలని ఆయన కోరారు.

# కొల్లేరు సమస్యలపై వినతులు స్వీకరించిన కేంద్ర సాధికారిత కమిటీ





**ఏలూరు,మేజర్‌న్యూస్** : కొల్లేరులోని కేంద్ర సాధికారిత కమిటీ కొల్లేరు ప్రాంతంలో క్షేత్రస్థాయి పర్యటన అనంతరం మంగళవారం రాత్రి ఏలూరు కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరానికి చేరుకుంది. ఈ సందర్భంగా దెందులూరు, ఏలూరు, ఉంగుటూరు మండలాలకు చెందిన పలువురు రైతులు,కొల్లేరు వాసులు,పర్యావరణ వేత్తలు తదితరులు అందజేసిన వినతి పత్రాలను కేంద్ర సాధికార కమిటీ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ స్వీకరించారు. అదే విధంగా దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్ వారి కుమార్తె నవ్యశ్రీకూడా కొల్లేరులోనిసమస్యలపై వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో కమిటీ మెంబరు కార్యదర్శులు డా.జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే,ప్రకాష్ చంద్రభట్ లతో పాటు అటవీశాఖ ప్రిన్సిపల్ చీఫ్ కన్సర్వేటర్ అజేయ్ కుమార్ నాయక్, మత్స్యశాఖ కమీషనరు రమాశంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ కె . వెట్రిసెల్వి, జిల్లా ఎస్పీ కె.పి.ఎస్. కిషోర్, పశ్చిమ గోదావరి జిల్లా జాయింట్ కలెక్టర్ టి.రాహుల్ కుమార్ రెడ్డి, దెందులూరు శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, కైకలూరు శాసన సభ్యులు డా. కామినేని శ్రీనివాస్, ఉంగుటూరు శాసన సభ్యులు పత్సమట్ల ధర్మరాజు,పాల్గొన్నారు.

# జగన్ అంటే నమ్మకం

## చంద్రబాబు అంటే మోసం పుస్తకం ఆవిష్కరణ



**యలమంచిలి,మేజర్ న్యూస్** : పాలకొల్లు నియోజకవర్గ ఇంచార్జ్ గుడాల శ్రీహరి గోపాలరావు (గోపి) ఆదేశాల మేరకు మండ లంలోని మేడపాడులో మంగళవారం జగన్ అంటే నమ్మకం ం చంద్రబాబు అంటే మోసం అనే పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో యలమంచిలి మండల వైఎస్‌ఆర్‌సీపీ అధ్యక్షులు ఉచ్చుల స్టాలిన్ బాబు, ఎంపీపీ ధనలక్ష్మి రవికుమార్, ఓదూరి భాస్కరరావు గుర్రాల కడియం బాలరాజు వెంకట్రావు, వీర ఉమా శంకర్, దొంగ విజయ్ కుమార్, గుడాల సురేష్, గంధం సత్య కీర్తి, కుక్కల బాలచంద్ర న్, అడబాల రాము, సిర్రనాగరాజు, కడిమి బాలరాజు పాలపర్తి సందీప్ శ్రీనివాస్, కడిమి శ్రీనివాస్, కాంద్రేకుల బాబి, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

### వైయస్ పాలెంలో చంద్రబాబు, పవన్ కళ్యాణ్, లోకేష్ చిత్రపటాలకు పాలాభిషేకం



**నర్సాపురం రూరల్, మేజర్‌న్యూస్** :తల్లికి వందనం పల్లె విద్యార్థులకు గొప్ప వరమని వైయస్ పాలెం సర్పంచ్ య ర్రంశెట్టి నాగ ముత్యమాంబఅన్నారు. మంగళవారం స్థానిక జిల్లా పరిషత్ హైస్కూల్ సమీపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, విద్యాశాఖ మంత్రి నారా లోకే ష్ చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ ప్రతి కుటుంబంలో ఆనందం నింపిన "తల్లికి వందనం" పథకం గురించి వివరించారు. విద్యార్థులు, తల్లులు కలిసి ఈ వేడుకను అత్యంత ఉత్సాహంగా నిర్వహించారు. ఇది పల్లె స్థాయిలో విద్యను ప్రోత్సహించేందుకు, తల్లుల సేవను గౌరవించేందుకు తీసుకున్న అభినందనీయం కార్యక్రమంగా నిలిచిందని సర్పంచ్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఏఎంసి మాజీవైస్ చైర్మన్ య ర్రం శెట్టి బాబులు, స్కూలు కమిటీ చైర్మన్ కృష్ణ,స్కూల్ హెచ్ఎం కోలపర్తి శ్రీనివాస్,మేడిది శ్రీనివాస్,సచివాలయం సెక్రటరీ రఘురాం,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# కిడ్నీ బాధితునికి అండగా కంచన చారిటబుల్ ట్రస్ట్



**నరసాపురం,మేజర్‌న్యూస్** : పట్టణంలోని ఆదికేశవ ఎంబార్ మన్నార్ స్వామి దేవాలయ పరిధిలో నివాసముంటున్న ఆత్మూరి కిషోర్ ఇటీవల కిడ్నీ వ్యాధికి గురి అయ్యారు. ఈ విషయం తెలుసుకున్న కంచన చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ కంచన రమేష్ నాయుడు (కె ఆర్ ఎన్) బాధితునికి ఆర్థికంగా అండగా నిలిచారు.ఈ మేరకు చారిటబుల్ చైర్మన్ రమేష్ నాయుడు ఆదేశాలతో మంగళవారం ట్రస్ట్ గౌరవ అధ్యక్షులు గెద్దాడ సంధాత్రి కిడ్నీ బాధితుని పరామర్శించి చారిటబుల్ ట్రస్ట్ ద్వారా కొంత ఆర్థిక సహాయం అందించారు. ఈ సందర్భంగా ట్రస్ట్ గౌరవాధ్యక్షులు మాట్లాడుతూ చైర్మన్ కంచన రమేష్ నాయుడు ఎవరికి ఏ కష్టం వచ్చినా ముందుంటారని తెలుపుతూ కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కిషోర్ కు హైదరాబాదులోని ప్రముఖ వైద్యశాలలో వైద్య సహకారం అందించేందుకు కృషి చేస్తున్నారని తెలిపారు. కంచన చారిటబుల్ ట్రస్ట్ , కంచన యువసేన ద్వారా నిరంతరం వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.కిడ్నీ వ్యాధితో బాధపడుతున్న కిషోర్ తొందరగా కోలుకోవాలని వారు ఆకాంక్షించారు. కంచన చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాల పట్ల చైర్మన్ రమేష్ నాయుడు ను పలువురు ప్రశంసిస్తున్నారు.

# కేంద్ర సాధికార కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ ఘన స్వాగతం









**ఏలూరు, మేజర్ న్యూస్** : కొల్లేరు ప్రాంతంలో రెండు రోజుల పర్యటనలో భాగంగా మంగళవారం ఏలూరు చేరుకున్న కేంద్ర సాధికార కమిటీ సభ్యులకు జిల్లా కలెక్టర్ కె.వెట్రిసెల్వి ఘనంగా స్వాగతం పలికారు. ముందుగా కమిటీ గౌరవ సభ్యులు చంద్రశేఖర్ గోయల్ కు,మెంబెర్ కార్యదర్శులు డా. జె.ఆర్. భట్, జి. భానుమతి, కమిటీ సభ్యులు సునీల్ లిమాయే, ప్రకాష్ చంద్ర భట్ లకు పూల మొక్కలు అందించి స్వాగతం పలికారు. కేంద్ర సాధికార కమిటీతో పాటు జిల్లా పర్యటనలో పాల్గొననున్న రాష్ట్ర అటవీ శాఖ ప్రభుత్వ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి అనంతరాముకి కూడా పూలమొక్కను అందించి కలెక్టర్ వెట్రిసెల్వి స్వాగతం పలికారు. ఎస్పీ కె.ప్రతాప్ శివకిశోర్, ఎమ్మెల్యేలు డా. కామినేని శ్రీనివాస్, పత్సమట్ల ధర్మరాజు, డిఎఫ్ఓ లు శుభం, విజయ, డిఆర్ఓ వి. విశ్వేశ్వరరావు, ఆర్డీఓ అచ్యుత్ అంబరీష్, ప్రభృతులు పాల్గొన్నారు.

# తూర్పు తాళ్లులో అంగన్వాడీ పిలుస్తోంది



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్** :మొంగల్తూరు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ తూర్పుతాళ్లు సెక్టార్ తూర్పుతాళ్లు గ్రామం గుత్తులవారిమెరక అంగన్వాడీ సెంటర్ లో అంగన్వాడీ పిలుస్తుంది కార్యక్రమం మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సీడీపీఓ బిఊర్మిళ పాల్గొని మాట్లాడుతూ సర్వేలో వున్న3-6 ఇయర్స్ పిల్లలుఅందరిని అంగన్వాడీలోనే నమోదు చేయాలనీ, ప్రీ స్కూల్ సిలబస్, అంగన్వాడీలో లభించే వసతులు, ఆరు రకాల అభివృద్ధులుపై తల్లి తండ్రులకు గ్రామ పెద్దలకు అవగాహనా కల్పించారు.ఈ ఆరు రకాల అభివృద్ధినే పిల్లల సమగ్రభివృద్ధికి దోహదపడుతుంది అని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ సిహెచ్ దుర్గా భవాని, అంగన్వాడీ కార్యకర్తలు ముత్యాలమ్మ, తల్లులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ ఏజెంట్లకు సమావేశం



**కుకునూర్,మేజర్‌న్యూస్:** మండల పరిధిలోని వివిధ పార్టీ నాయకులతో మరియు బూతు లెవెల్ ఏజెంట్లతో మంగళవారం నాడు తాసిల్దార్ కార్యాలయంలో సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది ఈ సమావేశంలో తాసిల్దార్ రమేష్ బాబు మాట్లాడుతూ బూతు లెవెల్ ఏజెంట్లు అందరూ కూడా ఓటర్ల లిస్టులో చనిపోయిన వారు పేర్లు స్థానికంగా ఉండని వారు వివిధ కారణాలవల్ల వేరువేరు ఉద్యోగాలకు బయటకు వెళ్ళినవారు మొదలైన వారి ని గుర్తించి వారు వివరాలను సేకరించి మాకు తెలియపరచినట్లయితే అటువంటి వారి పేర్లు వారి వారి గ్రామాల్లో గ్రామసభలు ఏర్పాటు చేసి అందరి సమక్షంలో అటువంటి వారి పేర్లను తొలగించడానికి జిల్లా అధికారులకు పంపించడం జరుగుతుందని అందువల్ల బూతు లెవెల్ ఏజెంట్లు అందరూ కూడా నిజాయితీతో పని చేయాలని వారన్నారు ఈ కార్యక్రమంలో సుమారు 30 మంది బూతు లెవెల్ ఏజెంట్లు అధికారులు తదితరులు పాల్గొన్నారు

# బిజెపితోనే సుస్థిర పాలన

## జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి





**నర్సాపురంరూరల్,మేజర్‌న్యూస్** : బిజెపితోనే దేశంలో సుస్థిర పాలన అందించగలిగామని, గతంలో పరిపాలన దేశ ప్రజలు చూశారని, ఈ 11 ఏళ్లలో ప్రధాని మోడీ నాయకత్వంలో ఎన్నో సవాళ్లు ఎదుర్కొంటూ అభివృద్ధి వైపు తీసుకు వెళ్తున్నామని ఆ పార్టీ జిల్లా అధ్యక్షురాలు అయినంపూడి శ్రీదేవి అన్నారు. మంగళవారం మండలం లోని రాజుల లంక గ్రామంలో ప్రధాని నరేంద్ర మోడీ పరిపాలన 11 సంవత్సరాలు పూర్తయిన సందర్భంగా వికసిత్ భారత్ సంకల్ప కార్యక్రమం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన శ్రీదేవి మాట్లాడుతూ భారతదేశం ప్రపంచానికే ఆదర్శంగా ఉండేలా ఈ 11 ఏళ్ల పాలనలో రుజువు చేశామని అన్నారు. జిల్లా ప్రధాన కార్యదర్శి, నర్సాపురం అసెంబ్లీ ఇంచార్జ్ కోమటి రవి జిల్లాప్రధాన కార్యదర్శి పుల పర్తి వెంకటేశ్వరరావు (పి వి ఆర్) మండల అధ్యక్షులు మెరుగు మువ్వల దిలీప్, జిల్లా కార్యదర్శి గుడాల ఈశ్వర్ చంద్ర,రైల్వే బోర్డు డి ఆర్ యు సి మెంబర్ నడికుడి పెద్ది రాజు,డాక్టర్ కొప్పర్తి నరేంద్ర, జిల్లా లీగల్ సెల్ కన్వీనర్ కొప్పర్తి వెంకట్, ఇతర బిజెపి కార్యకర్తలు నాయకులు మహిళలు ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# 'ఉత్కర్ష అభియాన్'పై గిరిజనులకు అవగాహన



**రంపచోడవరం,మేజర్‌న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని గిరిజన గ్రామాలకు మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ద్వారా 'ధర్తీ అభజన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్' ద్వారా గిరిజనులకు అవగాహన కల్పించడం జరుగుతుందని రంపచోడవరం ఐటీడీఏ ఎపీఓ జనరల్ డి.ఎన్.వి.రమణ తెలిపారు. గంగవరం మండలం దొరమామిడి గ్రామంలో మంగళవారం డిఏ జుగా పథకం సమావేశంలో ఐటీడీఏ ఎపిఓ జనరల్ డి.ఎన్.వి.రమణ మాట్లాడుతూ ధర్తీ అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ (డిఏ జూగా) పథకం అమలు చేయడానికి రంపచోడవరం ఏజెన్సీ ప్రాంతంలో 211 గ్రామాలు ముందుగా గుర్తించడం జరిగిందన్నారు. ఈవిధంగా గుర్తించిన గ్రామాలలో వివిధ శాఖల అధికారులు, సిబ్బందితో కమిటీలు వేయడం జరిగిందని తెలిపారు. కమిటీలు గుర్తించిన గ్రామాలలో గిరిజన తెగలకు అవగాహన సదస్సులు ద్వారా అవగాహన కల్పించడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈనెల 15వ తేదీ నుండి ఈనెల 30వ తేదీ వరకు డీఏ జూగా ద్వారా నిర్వహిస్తున్న అవగాహన సదస్సుల్లో అర్హులైన లబ్ధిదారులకు ఆధార్ కార్డులు, ఆయుష్మాన్ భారత్ కార్డులు, పీఎం ఆవాస్ యోజన పథకంలో పక్కా గృహాలు, పాఠశాలల నిర్మాణాలు, ఏకలవ్య మోడల్ పాఠశాలల నిర్మాణాలు, వైద్య ఆరోగ్య సేవలు అందించే విధంగా చర్యలు చేపట్టడం జరుగుతుందన్నారు. ప్రధానమంత్రి జన్మన్ పథకం కింద ఆర్థిక చేకూర్పు కల్పించాలని, అదేవిధంగా గ్యాస్ కనెక్షన్లు లేని లబ్ధిదారులను గుర్తించి పీఎం ఉజ్వల్ పథకంలో గ్యాస్ కనెక్షన్లు అందించాలన్నారు. ప్రతి కుటుంబానికి బ్యాంక్ అకౌంట్ ప్రారంభించాలన్నారు. డిఏ జూగా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్న గ్రామాలలో ఉన్న అంతరగత రహదారులు, విద్యుత్ సదుపాయాలు, త్రాగునీటి సౌకర్యాలు, పాఠశాలలు ఉన్నది లేనిది తెలుసుకొని మౌలిక సదుపాయాలు కల్పించి గిరిజన గ్రామాలను అభివృద్ధి చేయాలని సూచించారు. నిరుద్యోగ గిరిజన యువతకు నైపుణ్య శిక్షణ అందించాలన్నారు. అదేవిధంగా స్థానిక ప్రజాప్రతినిధులను భాగస్వాములను చేయాలన్నారు. వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేసి దర్తి అభ జన జాతీయ గ్రామ ఉత్కర్ష అభియాన్ విజయవంతంగా నిర్వహించి, గిరిజన ప్రాంత అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మణరావు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# సబ్సిడితో రైతులకు నాణ్యమైన విత్తనాలు పంపిణీ



**ఎటపాక, మేజర్ న్యూస్ :** కూటమి ప్రభుత్వం రైతుల కోసం అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతుందని టిడిపి అరకు పార్లమెంటు కార్యదర్శి మువ్వ శ్రీనివాస్ పేర్కొన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా, రైతుల పక్షపాతిగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పనిచేస్తున్నారన్నారు. ఎటపాక మండల వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో స్థానిక సర్పంచ్ కారం వెంకటేశ్వర్లు అధ్యక్షతన మంగళవారం ఏర్పాటు చేసిన విత్తన పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరై విత్తనాలు పంపిణీ చేసి మాట్లాడారు. ఖరీఫ్ సీజన్లో కూటమి ప్రభుత్వం ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నాయకత్వంలో రైతులకు సకాలంలో నాణ్యమైన విత్తనాలను ప్రభుత్వ సబ్సిడీతో అందిస్తోందని తెలిపారు. ఇది రైతు మేలు కోరే మంచి ప్రభుత్వమన్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు జూన్ 21 నుంచి అన్నదాత సుఖీభవ ద్వారా రైతుల ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం మొదటి విడత కింద రూ.7000లు, కేంద్రం ఇచ్చే రూ.2000లు కలిపి మొత్తం రూ.9000లు నగదు జమ చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వ్యవసాయ శాఖ సిబ్బంది ఎస్.రవితేజ, బి.స్వాతి, కె.శశికాంత్, పి.శ్రీనివాస్, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# ఏజెన్సీ మహిళలకు వెదురు ఉత్పత్తులతో ఉపాధి





**రంపచోడవరం, మేజర్ న్యూస్ :** ఏజెన్సీ ప్రాంతంలోని స్వయం సహాయక సంఘాల మహిళలకు వెదురు ఉత్పత్తులు ద్వారా ఉపాధి కల్పించడం జరుగుతుందని అల్లూరి సీతారామరాజు జిల్లా డి ఆర్ డి ఎ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి పేర్కొన్నారు. మంగళవారం అల్లూరి సీతారామరాజు జిల్లా డి ఆర్ డి ఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి ఏజెన్సీ ప్రాంతంలో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మారేడుమిల్లి సమీపంలో వెదురు ప్రాథమిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు రాష్ట్ర సెర్ఫ్ డైరెక్టర్ పద్మావతి, అడిషనల్ డైరెక్టర్ మహిత, చీఫ్ ప్రాజెక్ట్ ఎగ్జిక్యూటివ్ నీజు ఇండస్ట్రీ ఫౌండేషన్ టీము పర్యటించడం జరిగిందని ఆయన తెలిపారు. వెదురు ప్రాథమిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు ప్రభుత్వం రూ.50 లక్షలు మంజూరు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. వివిధ రకాలైన వెదురు ఉత్పత్తులు తయారు చేయుటకు మిషనరీ కొరకు రూ.35 లక్షలు, అదేవిధంగా ఆపరేషన్ కొరకు 15 లక్షల రూపాయలు ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఒక సంవత్సరంలో ఒక వెయ్యి 500 టన్నులు ప్రాసెస్ చేయడం జరుగుతుందని ఆయన తెలిపారు. ఈ వెదురు ఉత్పత్తులలో ఐదు కోట్ల రూపాయల టర్నోవర్ చేయడం లక్ష్యంగా పెట్టడం జరిగిందని ఆయన తెలిపారు. విజయవాడ నుంచి వచ్చిన సెర్ఫ్ టీము రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి కట్టా సింహాచలంను, డివిజనల్ ఫారెస్ట్ అధికారి రవీంద్ర ధామను మర్యాదపూర్వకంగా కలవడం జరిగిందని ఆయన తెలిపారు. మారేడుమిల్లిలో వెదురు ప్రాదధిక ఉత్పత్తి కేంద్రం ఏర్పాటు చేయుటకు వారు సానుకూలంగా స్పందించారు.

వెదురు ప్రాదమిక ఉత్పత్తి కేంద్రం అల్లూరి సీతారామరాజు జిల్లా కలెక్టర్ ఏ.ఎస్.దినేష్ కుమార్ ఆదేశాలు మేరకు ఏర్పాటు చేయడం జరుగుతుందని ప్రాజెక్ట్ డైరెక్టర్ మురళి తెలిపారు. ఈ కార్యక్రమంలో వెలుగు ఏపిడి దేగలయ్య, డిపిఎంలు పరమేష్, అపర్ణ తదితరులు పాల్గొన్నారు.

## తల్లిదండ్రుల చెంతకు తప్పిపోయిన బాలిక



**కాకినాడ, మేజర్ న్యూస్ :** అలిగి ఇంటినుండి వెళ్లిపోయిన బాలికను కాకినాడ రూరల్ ఇంద్రపాలెం పోలీసులు జాడ కనుగొని తిరిగి తల్లిదండ్రుల వద్దకు చేర్చారు. ఎస్సై వీరబాబు తెలిపిన వివరాల ప్రకారం చీడిగ హైవే రోడ్డు పక్కన గల కొత్త కాలనీకి చెందిన చల్లా సంద్య, సురేష్ దంపతుల కుమార్తె అయిన చల్లా సత్య పావని (10) ప్రస్తుతం 5వ తరగతి చదువుతున్న అమ్మాయి సోమవారం ఉదయం ఇంటి నుండి బయటకు వెళ్లిపోయినట్లు, ఆమె ఆచూకీ కోసం ఆమె తల్లి అదే రోజు రాత్రి 8:30 గంటలకు ఇచ్చిన పిర్యాదుపై ఇంద్రపాలెం పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎమ్.వీరబాబు కేసు నమోదుచేసి, ప్రత్యేక టీంలను ఏర్పాటు చేసి, బాలిక ఆచూకీ కోసం గాలించి, సీసీ టీవీ ఫూటేజ్ ఆదారంగా మరియు సోషల్ మీడియాలో బాలిక కోసం ఇచ్చిన సమాచారం ఆదారంగా, సదరు బాలికని రామచంద్రాపురం గ్రామంలో ఉన్నట్లుగా గుర్తించారు. ఇంట్లో తన తల్లి మందలించిన కారణంగా, బాలిక ఇంటి నుండి బయటికి వెళ్లిపోయినట్లు చెప్పినది. సదరు బాలికని ఆమె తల్లికి అప్పగించారు. నేర పరిశోధనలో సిసి కెమెరాల పాత్ర అతి ముఖ్యమైనదని, ప్రతి ఒక్కరూ వారి ఏరియాలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని జిల్లా ఎస్పీ సూచించారు.

# రికార్డుల తనిఖీ



**ఆత్రేయపురం, మేజర్ న్యూస్ :** ఆత్రేయపురం మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మంగళవారం ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా ప్రజాపరిషత్ ఉప ముఖ్య కార్యనిర్వహణాదికారి వి.రాంగోపాల్ రికార్డులను తనిఖీ చేశారు. రికార్డుల తనిఖీలో భాగంగా నిధులు వినియోగము, అభివృద్ధి సంక్షేమ పథకాల అమలు తీరు పరిశీలించారు. ఎంపిడిఓ బి.కె.ఎస్.ఎస్.వెంకటరామన్ మండల పరిషత్ పరిపాలనాధికారి, వి.రామ స్వరూప్, సీనియర్ సహాయకులు పి.అనిల్ కుమార్, జూనియర్ సహాయకులు, ఆర్.ఎస్.ప్రత్యూష, మరియు టైపిస్టు పి.పురుషోత్తమరావు వున్నారు.

## ఆదిత్య యూనివర్సిటీలో 6ఏ నావెల్ ఎన్.సి.సి. సెలక్షన్ క్యాంపు విజయవంతం



**గండేపల్లి, మేజర్ న్యూస్ :** 08 జూన్ 2025 నుంచి 17 జూన్ 2025 వరకు జరిగిన సి.ఏ.టి.సి-6మరియు ఐ.డి.ఎస్.ఎస్.సి. టి.సి.ఎస్. క్యాంపు విజయవంతంగా ముగిసింది అని యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ యాదవ్ తెలిపారు. పది రోజులపాటు నిర్వహించిన ఈ క్యాంపు ఎంతో ఫలప్రదంగా విజయవంతంగా ముగిసింది అని సంతృప్తి వ్యక్తం చేసారు. ఈ క్యాంపు విజయవంతం చేసిన ప్రతిఒక్కరికి అభినందనలు తెలిపారు. ఈ క్యాంపులో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల నుండి వచ్చిన 600 మంది ఎన్.సి.సి. క్యాడెట్స్ కి ఆదిత్య యూనివర్సిటీ ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చక్కటి అతిథ్యం ఇవ్వడం మరువలేనిది అని ఎన్.సి.సి. అధికారులు ఆనందం వ్యక్తం చేశారు. ఎన్‌సీసీ క్యాడెట్స్‌ని ప్రోత్సహించేందుకు గాను, మరియు యాజమాన్యం అందించిన తోడ్పాటుకి గాను 6ఏ నావెల్ ఎన్.సి.సి. యూనిట్ కమాండింగ్ ఆఫీసర్ అజయ్ యాదవ్, స్టాఫ్ గోవిందరావు ఆదిత్య యూనివర్సిటీ డిప్యూటీ ప్రో ఛాన్సిలర్ డా ఎం. శ్రీనివాసరెడ్డిని కలిసి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియచేసి అభినందనలు తెలియజేశారు.

# ప్రాథమిక పాఠశాల,అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన జేసి





– ధాత్రిరెడ్డి దత్తత తీసుకున్న స్కూల్‌కు లక్షలాది రూపాయలతో మౌలిక వసతులు

పెదపాడు,మేజర్ న్యూస్: పెదపాడు మండలంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాల తాళ్లగూడెం నందు,అంగన్వాడి పాఠశాలను మంగళవారం జిల్లా జాయింట్ కలెక్టర్ పి. దాత్రిరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పేద పిల్లలందరూ కూడా నాణ్యమైన విద్యద్వారా అభివృద్ధి పథంలోకి రావాలని దానికి ఉపాధ్యాయులపై ఆధారపడి ఉందని, కావున విద్యార్థులకు లెక్కలు,ఆంగ్లం మీద పట్టు సాధించే విధంగా తర్ఫీదు ఇవ్వాలని తెలిపారు. విద్యార్థులతో 30 నిమిషాల సేపు పాఠ్యాంశాలపై వివిధ ప్రశ్నలు అడగడం వారితో ముచ్చటించడం జరిగింది. ఉపాధ్యాయిని ఇందిరను పది నిమిషాలు పాఠం చెప్పించి తర్వాత ఆమెను అభినందించారు. పాఠశాలలో అమలవుతున్న మధ్యాహ్న భోజనాన్ని ,విద్యార్థులకు రాగిజావ పంపిణీ చేశారు. పాఠశాలలో తీసుకున్న సన్నబియ్యాన్ని తనిఖీ చేశారు పాఠశాల ఆవరణలో ఆట వస్తువులను వెంటనే ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. జాయింట్ కలెక్టర్ దత్తత చేసుకున్న ఈ పాఠశాలను లక్షలాది రూపాయలు వెచ్చించి పాఠశాలలకు అవసరమయ్యే మౌలిక వసతులు అనగా త్రాగునీరు, టాయిలెట్స్ ను పునర్నిర్మించడం ,పాఠశాల చుట్టూ పటిష్టమైన ఫెన్సింగ్ ఏర్పాటు చేయడం, పాఠశాలకు పెయింట్స్ వేయించడం,విద్యార్థిని విద్యార్థులకు పాఠాలుఅర్థమయ్యే విధంగా బొమ్మల తోనూ చక్కటి మోడల్‌స్కూల్‌గాతీర్చిదిద్దడం జరిగిందన్నారు.అనంతరం అంగన్వాడి విద్యార్థులతోనూ కొద్దిసేపు ముచ్చటించారు. తదనంతరం డ్వాక్రా మహిళలతో మాట్లాడుతూ వారు చేస్తున్న యాక్టివిటీస్ ను అడిగి తెలుసుకున్నారు. పాఠశాల రూపురేఖలు మార్చిన జాయింట్ కలెక్టర్ ధాత్రిరెడ్డి చిన్నారులు పుష్పగుచ్చాలతో, శాలువాతో సత్కరించారు. కార్యక్రమంలో మండల తాసిల్దార్ కృష్ణ జ్యోతి, మండల విద్యాశాఖ అధికారి సభిత నరసింహమూర్తి, ఎఇ మురళీకృష్ణ, ఎంఇఓ–2 రవీంద్ర, ప్రధానో పాధ్యాయుడు గంగరాజు, సర్పంచ్, అంగన్వాడీ సూపర్వైజర్లు వీఆర్వోలు, ఎంపీటీసీలు మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# ప్రజా పంపిణీ బియ్యాన్ని పురుగు పట్టకుండా తగిన చర్యలు





– జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రి రెడ్డి ఆదేశం

పెదవేగి,మేజర్‌న్యూస్: పెదవేగి మండలం వంగూరు సివిల్ సప్లైస్ గోడౌన్ ను జిల్లా జాయింట్ కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి ఆకస్మిక తనిఖీ చేశారు. మంగళవారం జిల్లా పౌర సరఫరాల మేనేజర్,స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ విజిలెన్స్ కలిసి తనిఖీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రజా పంపిణీ బియ్యాన్ని దిగుమతి చేసిన వెంటనే పురుగులు పట్టకుండా తగు జాగ్రత్తలు తీసుకోవలసినదిగా గోడౌన్ మేనేజర్‌కి ఆదేశించారు. గోడౌన్‌లో నిల్వ ఉన్న ప్రజా పంపిణీకి సంబంధించిన బియ్యాన్ని పురుగులు పట్టకుండా తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ఆదేశించారు. గోడౌన్ పరిసర ప్రాంతాలని పరిశుభ్రముగా ఉండే విధముగా, గోడౌన్ అంతా పురుగు రహిత ప్రాంతంగా వుంచాలని సూచించారు. జిల్లాలో ఉన్న అందరి గోడౌన్ మేనేజర్ లకు ప్రజా పంపిణీకి సంబందించిన బియ్యాన్ని పురుగులు పట్టకుండా సత్వరమే చర్యలు తీసుకొని ఎంఎల్ఎస్ పాయింట్లకు పురుగులు లేని బియ్యాన్ని ప్రజా పంపిణీకి సరఫరా చేయవలసినదిగా ఆదేశించారు.

# ప్రజలకు జవాబిదారి వ్యవస్థగా కూటమి ప్రభుత్వం



– ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ

పెనుమంట్ర,మేజర్‌న్యూస్ : సాక్షి మీడియాలో అమరావతి రైతులను వేశ్య ల రాజధానిగా మాట్లాడటాన్ని జగన్మోహన్ రెడ్డికి తప్పుగా కనిపించడం లేదని మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ విమర్శించారు. తమ సాక్షి మీడియా తప్పు చేస్తే మహిళలకు బహిరంగ క్షమాపణ చెప్పటం పోయి దానిని కప్పిపుచ్చేందుకు ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు. మేము గానీ మా ప్రభుత్వం గానీ తప్పు చేస్తే అది తప్పని చెప్పే ధైర్యం మాకు ఉందని కానీ జగన్మోహన్ రెడ్డికి చెప్పే ధైర్యం లేదని అన్నారు ఇదే ధోరణి పంపిస్తే సమాజం కలుషితమవుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. పెనుమంట్ర మండలం జుత్తిగ, వెలగల వారి పాలెం లో పల్లె పల్లెకు మన పితాని ప్రజా సమస్యల పరిష్కార వేదికలో పాల్గొన్న ఆయన మాట్లాడారు ప్రజలకు జవాబిదారి వ్యవస్థ కూటమి ప్రభుత్వం వల్ల సాధ్యమవుతుందని మీరిచ్చిన అధికారంతో ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా అమలు చేస్తున్నామని అన్నారు. ప్రభుత్వ పాఠశాలను బలోపేతం చేసేందుకు కూటమి ప్రభుత్వం పనిచేస్తుందని ఎంతమంది పిల్లలు చదివితే అంతమందికి తల్లికి వందనం పథకం అమలు చేసామని అన్నారు. ఆగస్టు 15 నుండి మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం ప్రారంభిస్తున్నామని చెప్పారు.

– కూటమి నాయకులు ఐక్యతతో ముందుకు సాగాలి –

జనసేన టిడిపి బిజెపి నాయకులు చిన్న మనస్పర్థలు ఉంటే పక్కన పెట్టి ప్రజల కోసం పార్టీ కోసం ఐక్యతతో ముందుకు సాగాలని ఎమ్మెల్యే పితాని సత్యనారాయణ అన్నారు. కూటమి పార్టీల నాయకులు విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. రానున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో సమిష్టిగా పనిచేసి విజయకేతనం ఎగరవేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు వెలగల బుల్లి రామిరెడ్డి సర్పంచ్ సర్పంచ్ వెలగల సుగుణమ్మ, ఎంపీటీసీ మాంద్రు కుమారి, బిజెపి నాయకులు కృష్ణారెడ్డి, కదలి ఏడుకొండలు, గూడూరు మురళి, కొవ్వూరి శ్రీనివాసరెడ్డి, జుత్తిగ లక్ష్మణ్, తాసిల్దార్ వై రవికుమార్ ఎంపీడీవో ఎమ్మెస్ ప్రభాకర్ రావు వివిధ శాఖ అధికారులు జనసేన బిజెపి టిడిపి నాయకులు పాల్గొన్నారు.

# జంగారెడ్డిగూడెం సీఐగా సుభాష్ బాధ్యతలు స్వీకారం

జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: సీఐగా ఎం వి.సుభాష్ మంగళవారం బాధ్యతలు స్వీకరించారు. ఈసందర్భంగా సీఐ మాట్లాడుతూ జంగారెడ్డిగూడెం సర్కిల్‌లో ఎటువంటి అసాంఘిక కార్యకలాపాలు జరగకుండా చర్యలు తీసుకుంటామని ,ఎక్కడ ఎటువంటి అసాంఘిక చర్యలు జరిగినా సహించేది లేదని అన్నారు.



## నేడు భీమడోలు సెక్షన్ పరిధిలో విద్యుత్‌కు అంతరాయం

భీమడోలు,మేజర్‌న్యూస్: భీమడోలు సెక్షన్ పరిధిలోని 33/11 కెవి పూళ్ళ సబ్–స్టేషన్ పరిధిలోని మొక్కలు కటింగ్ ,విద్యుత్ కొత్త లైన్స్ వేయడం కొరకు ఈ క్రింది పరిధిలోని 11 కెవి పూళ్ళ ఫీడర్లకు ఈ నెల 18వ తేదీ బుధవారం ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం ఒంటి గంట వరకు సరఫరా నిలిపి వేయబడునని ఆపరేషన్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కె.ఎం.అంబేద్కర్ ఒక ప్రకటనలో తెలిపారు.పూళ్ళ గ్రామాలకు విద్యుత్ సరఫరా అంతరాయం కలుగును కనుక వినియోగదారులు సహకరించాలని అంబేద్కర్ కోరారు.

## నూజివీడు బిజెపి మండల కన్వీనర్‌గా నక్కా నాగశివ



నూజివీడు,మేజర్ న్యూస్ : బిజెపి నూజివీడు మండల కన్వీనర్‌గా నక్కా నాగ శివ,కో కన్వీనర్‌గా నెక్కల పుష్కష్ణారావులు నియమితు లైయ్యారు. ప్రస్తుత మండల కమిటీ కాల పరిమితి ముగియటంతో నూతన కమిటీ నియామకం ఏర్పాటుకు జిల్లా పార్టీ కార్యాచరణ ప్రకటించింది. ముందుగా గ్రామ స్థాయిలో బూత్ కమిటీల నిర్మాణానికి మండల పార్టీ ముఖ్య నాయకుల తీర్మానం మేరకు నక్కా నాగ శివ, నెక్కలపు కృష్ణారావులను నియమకానికి జిల్లా బిజెపి అధ్యక్షులు చౌటపల్లి విక్రమ్ కిషోర్ ఆదేశాలు జారిచేశారు. ఈ మేరకు మంగళవారం నూజివీడు లో జరిగిన సమావేశంలో నక్కా నాగశివను కన్వీనర్‌గా బాధ్యతలను అప్పగించారు.పార్టీ పరిశీలకులుగా సీనియర్ నాయకులు బోను అప్పారావు, బిజెపి జిల్లా ఉపాధ్యక్షులు ఎం. రాజశేఖర్, నూజివీడు అసెంబ్లీ ఇంచార్జి మాటూరి రవికాంత్,జిల్లాకార్యవర్గసభ్యులుభావరాజు పుల్లారావు లు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సమావేశంలో సీనియర్ నాయకులు లావు కుటుంబరావు చౌదరి,నూజివీడు మండల మాజీ అధ్యక్షులు నక్కా శ్రీనివాసరావు, మండల ఉపాధ్యక్షులు నెక్కలపు కృష్ణారావు మరీదు శ్రీకాంత్,ఎల్. మణిరత్నం తదితరులు పాల్గొన్నారు.

## యోగాతో స్వల్పకాలిక,దీర్ఘకాలిక వ్యాధులు దూరం



నూజివీడు,మేజర్‌న్యూస్: మండలం లోని మద్దాయి కుంట ఎంపీయూపీ పాఠశా లలో విద్యార్థులతో మంగళ వారం యోగా చేయించారు. ఇంచార్జ్ ప్రధానోపాధ్యా యులు దారపురెడ్డి భాస్కరరావు మాట్లాడుతూ భారతీయ సంస్కృతి సాంప్రదాయాల లో యోగా ప్రధానమైన అంశం అన్నారు.యోగాతో ఎన్నో స్వల్పకాలిక, దీర్ఘకాలికవ్యాధులుదూరమవుతాయని సోదాహరణం గా వివరించారు. ఆ నెల 21అంతర్జాతీయ యోగా దినోత్సవం సందర్భంగావిద్యార్థులుఅవగాహన పెంపొందించు కోవాలన్నారు.

## హనుమాన్ నామస్మరణతో మారుమోగిన మద్ది ఆలయం



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: మండలంలోని గుర్వాయి గూడెంలో శ్రీ మద్ది ఆంజనేయ స్వామివారి ఆలయం స్వామి వారికి ప్రీతికరమైన మంగళ వారం కావడంతో పెద్ద సంఖ్యలో భక్తులు బారులుతీరి స్వామివారినిదర్శించుకున్నారు. తెల్లవారు జామున ఆలయ అర్చకులు స్వామివారి ప్రత్యేక సేవ,నిత్యార్చన పూజలు నిర్వహించారు. అనంతరం స్వామి వారు ప్రత్యేక అలంకరణతో భక్తులకు దర్శనం ఇచ్చారు. భక్తుల హనుమాద్ నామస్మరణతో ఆలయం మార్మోగింది. ఆలయం చుట్టూ 108 ప్రదక్షిణలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. మజ్జిగ చలివేంద్రం వద్ద పలువురు భక్తులు దాహార్తి తీర్చుకున్నారు. మధ్యాహ్నం వరకు దేవస్థానం నకు వివిధ సేవల విరాళాల ద్వారా రూ. 2,15,293 లు సమకూరింది. సుమారు 1500 మంది భక్తులు నిత్య అన్నదాన సత్రం నందు అన్న ప్రసాద వితరణ చేశారని ఆలయ కార్యనిర్వాహణాధికారిణి ఆర్.వి చందన తెలిపారు.

## ముత్యాలమ్మ ఆలయానికి రూ.30వేలతో స్టీల్ గేట్ బహుకరణ



జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్: పట్టణంలో శ్రీ ముత్యాలమ్మ అమ్మవారి దివ్య సన్నిధిలో దాత చోడవరపు రంగా జ్యోతి దంపతులకు అపూర్వ సత్కారం నిర్వహించారు. ఆలయ చైర్మన్ బవిరిశెట్టి మురళీకృష్ణ పద్మ కుమారి దంపతుల ఆధ్వర్యంలో ప్రముఖ ఆధ్యాత్మికవేత్త ఈమని శశి కుమార్ శర్మ మాట్లాడుతూ అమ్మవారి ఆలయంలో అనేక అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతున్న సందర్భంలో ప్రధాన సింహ ద్వారానికి స్టీల్ రైలింగ్ గేట్ ఇచ్చి భక్తులందరూ రోజంతా అమ్మవారి దర్శనాలు చేసుకునేందుకు వెసులుబాటును కల్పించారని కొనియాడారు. ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవకు సంబంధించి నటువంటి స్టాండ్ ఈ దంపతుల అందించారని తెలిపారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పలువురు రంగా దంపతులను అభినందించారు.